RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 76, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 28 - జూన్ - 2025, వెల రూ.5/-

## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..
# క్షమాపణ చెప్పాల్సిందే..

- రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు.
- రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి
- లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్
- సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు
- బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

పాట్నా: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం వేడెక్కింది. బీహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ స్పీడ్ పెంచారు. అధికార నితీష్ కుమార్, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిషోర్ సవాల్ విసిరారు. బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..




## మంజీరాకు ముప్పు.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు




- మంజీరా బ్యారేజీని ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందన్న కేటీఆర్
- మేడిగడ్డపై యాగీ.. మంజీరాపై మౌనమా? అని ప్రశ్న
- కక్ష సాధింపు మాని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టు ఘటన జరిగి ఒక్కరోజు కూడా గడవకముందే, ఇప్పుడు హైదరాబాద్ జంట నగరాల దాహార్తిని తీర్చే మంజీరా బ్యారేజీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగు, తాగునీటి

## తిరుమల కల్తీ లడ్డూ కేసు...
## సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక




- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ

# ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

- తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలి
- ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు..
- ప్రణాళిక బద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.



హైదరాబాద్: తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం హేతుబద్ధమైన నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు, ఇతర వసతులు.. ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళిక మిగతా..2లో




## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..
## పోలీసులకు హైకోర్టు ఆదేశం

సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట

నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం

ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు

జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ

## ఊహించని విధంగా గుడివాడలో
# ప్రత్యక్షమైన కొడాలి నాని



చాలా కాలం తర్వాత గుడివాడకు వచ్చిన కొడాలి నాని

దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం గుడివాడ కోర్టుకు వచ్చిన కొడాలి నాని రాకతో కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు

అమరావతి: వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని గత ఎన్నికల తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారిగా గుడివాడలో ప్రజల మధ్యకు వచ్చారు. ఓ దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన శుక్రవారం గుడివాడ కోర్టుకు హాజరయ్యారు. చాలా కాలంగా రాజకీయాలకు, బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నాని, ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో మిగతా..2లో




## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

మావోల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి

జీవో 49ను తాను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నానని స్పష్టం

ఆదివాసుల జోలికి వెళ్లొద్దని అటవీ అధికారులకు ఆదేశాలిచ్చామన్న సీతక్క

# టూరిజం క్యారవాన్‌లను
## జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్సిలీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి
- దిండిలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన బాబా రామ్‌దేవ్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.




### చంద్రబాబు పనితీరు అద్భుతం

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి మిగతా..2లో

## 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలపై రగడ..
## ఆర్ఎస్ఎస్‌పై జైరాం రమేశ్ ఫైర్




రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర మాటల యుద్ధం

'లౌకిక', 'సోషలిస్ట్' పదాలపై ఆర్ఎస్ఎస్ నేత హొసబళె వ్యాఖ్యలు

సుప్రీంకోర్టు తీర్పును గుర్తు చేస్తూ ఆర్ఎస్ఎస్‌పై వ్యంగ్యాస్త్రాలు




## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తి

## విషయం లేనందువల్లే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు

- బనకచర్ల అంశాన్ని రేవంత్ పక్కన పెడుతున్నారన్న హరీశ్
- బనకచర్లపై కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్
- ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్న హరీశ్




హైదరాబాద్: బనకచర్ల ప్రాజెక్ట్ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) పేరుతో సీఎం కేవలం కాలయాపన చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ పీపీటీ కేవలం కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల కోసమే ఇచ్చారని, ఇది ఓ నాటకమని మండిపడ్డారు. 2016 నాటి అజెండా మినిట్స్‌పై

## చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు..
## నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్




చైనాతో సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి భారత్ చొరవ

నాలుగు సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ఎస్సీఓ సమావేశంలో భేటీ

## వస్తున్నాయొస్తున్నాయ్.. జగన్నాథ రథ చక్రాలొస్తున్నాయ్..

వైభవంగా ప్రారంభమైన పూరీలో జగన్నాథ రథయాత్ర

జగన్నాథుని దర్శనం కోసం లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు




సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో గుండిచా ఆలయానికి జగన్నాథుడి ప్రయాణం

ఐదంచెల భద్రత.. 10,000 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలపై రగడ..
# ఆర్ఎస్ఎస్‌పై జైరాం రమేశ్ ఫైర్

ఢిల్లీ: భారత రాజ్యాంగంలోని 'లౌకిక వాద' (సెక్యులర్), 'సామ్యవాద' (సోషలిస్ట్) పదాలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబళె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఆర్ఎస్ఎస్ మొదటి నుంచీ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తోందని, దాని రూపకర్తలపై దాడి చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఎక్స్ వేదికగా జైరాం రమేశ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని ఎన్నడూ అంగీకరించలేదు. 1949 నవంబర్ 30 నుంచే డాక్టర్ అంబేద్కర్, నెహ్రూ వంటి రాజ్యాంగ నిర్మాతలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది" అని ఆయన ఆరోపించారు. మనుస్మృతి స్ఫూర్తితో రాజ్యాంగం లేదన్నదే ఆర్ఎస్ఎస్ అసంతృప్తికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు పదేపదే కొత్త రాజ్యాంగం కావాలని పిలుపునిచ్చాయని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ప్రధాని మోదీ ప్రచారంలో ఇదే నినాదాన్ని వినిపించారని, అయితే దేశ ప్రజలు ఆ పిలుపును గట్టిగా తిరస్కరించారని రమేశ్ గుర్తుచేశారు. అయినప్పటికీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చాలనే డిమాండ్లు ఆర్ఎస్ఎస్ వర్గాల నుంచి ఇంకా వస్తూనే ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జైరాం రమేశ్ ప్రస్తావించారు. రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను చేర్చిన 42వ సవరణను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తుచేశారు. "ఆర్ఎస్ఎస్ అగ్ర నాయకుడు ఇప్పుడు లేవనెత్తుతున్న అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తే 2024 నవంబర్ 25న ఒక తీర్పు ఇచ్చారు. దయచేసి ఆ తీర్పును చదవమని ఆయనను కోరుతున్నాం" అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. పార్లమెంటుకు రాజ్యాంగాన్ని, దాని పీఠికను సవరించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. కేశవానంద భారతి, ఎస్ఆర్ బొమ్మై వంటి చారిత్రక కేసుల్లో లౌకికవాదం అనేది రాజ్యాంగం యొక్క మౌలిక లక్షణమని న్యాయస్థానం పలుమార్లు పునరుద్ఘాటించిందని ఆయన పేర్కొన్నారు.

హొసబళె ఏమన్నారంటే...?

నాటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో దత్తాత్రేయ హొసబళె మాట్లాడారు. రాజ్యాంగంలో 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను బలవంతంగా చేర్చారని, వాటిపై ఇప్పుడు పునఃసమీక్ష జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన వారు ఇంతవరకు క్షమాపణ చెప్పలేదని కూడా ఆయన విమర్శించారు. హొసబళె వ్యాఖ్యలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలపై ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ మధ్య మరోసారి సైద్ధాంతిక పోరు మొదలైంది.

## చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు..
# నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్

ఢిల్లీ: భారత్-చైనా మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించి, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా నాలుగు సూత్రాలతో కూడిన ఒక ప్రత్యేక ఫార్ములాను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాకు ప్రతిపాదించారు. చైనాలోని కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశం సందర్భంగా ఆయన చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సరిహద్దుల్లో శాంతిని పునరుద్ధరించడమే లక్ష్యంగా రాజ్‌నాథ్ ఈ ప్రణాళికను చైనా ముందుంచారు. రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించిన నాలుగు అంశాల ప్రణాళికలో సరిహద్దు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే కీలకమైన అంశాలు ఉన్నాయి. 2024లో బలగాల ఉపసంహరణ కోసం చేసుకున్న ఒప్పందానికి ఇరు దేశాలు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రెండోదిగా, సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను పూర్తిగా చల్లార్చేందుకు నిరంతర ప్రయత్నాలు కొనసాగించాలని సూచించారు. మూడో అంశంగా, సరిహద్దుల మార్కింగ్, డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, వివాదాలకు శాశ్వత ముగింపు పలకాలని ప్రతిపాదించారు. చివరగా, ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకోవడానికి, సంబంధాలను మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న ప్రత్యేక ప్రతినిధుల స్థాయి యంత్రాంగాన్ని ఉపయోగించుకుని కొత్త ప్రక్రియలను రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ కేవలం చైనా సరిహద్దు అంశాలకే పరిమితం కాలేదు. పాకిస్థాన్ ప్రేరేపిత సరిహద్దు ఉగ్రవాదం అంశాన్ని కూడా ఆయన చైనా రక్షణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో భారత్ ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా 'ఆపరేషన్ సిందూర్' అనేది ఇప్పుడు భారత్ స్పష్టమైన, సైద్ధాంతిక వైఖరి అని ఆయన నొక్కిచెప్పినట్లు సమాచారం. ఈ చర్చల ద్వారా సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడంతో పాటు, వ్యూహాత్మక అంశాలపై కూడా భారత్ తన దృఢమైన వైఖరిని చైనాకు స్పష్టం చేసినట్లయింది.

## వస్తున్నాయొస్తున్నాయ్.. జగన్నాథ రథ చక్రాలొస్తున్నాయ్..

ఢిల్లీ: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ అపురూప ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీ క్షేత్రానికి పోటెత్తారు. దీంతో పూరీ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. జై జగన్నాథ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్న భక్తులు స్వామి వారి రథాలను లాగేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఏటా ఆషాడ మాస శుక్లపక్ష విదియ నాడు ఈ యాత్రను నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో భాగంగా, జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుంచి గుండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారు. పురాణాల ప్రకారం గుండిచా ఆలయాన్ని స్వామి వారి జన్మస్థలంగా భక్తులు విశ్వసిస్తారు. సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో భక్తులు జగన్నాథుడి రథమైన 'నందిఘోష్', బలభద్రుడి రథం 'తాళధ్వజ', సుభద్ర దేవి రథం 'దర్పదళన్'లను స్వయంగా లాగుతారు. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రథయాత్ర సందర్భంగా పూరీలో ఐదంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. 200 ప్లాటూన్ల పోలీసు బలగాలతో పాటు, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ వంటి కేంద్ర బలగాలకు చెందిన 8 కంపెనీలను మోహరించారు. ఈ ఏడాది యాత్ర కోసం పూరీ నగరం చుట్టూ సుమారు 10,000 మంది ఒడిశా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, హోంగార్డులు విధుల్లో ఉన్నారు. ఈసారి భద్రతలో భాగంగా ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. ఉత్తరా స్క్వేర్ నుంచి పూరీ పట్టణం వరకు, అలాగే పూరీ నుంచి కోణార్క్ మార్గంలో దాదాపు 275 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ట్రాఫిక్, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు తొలిసారిగా ఒక ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా నెలకొల్పారు.

## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

హైదరాబాద్: ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు. వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు. అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల
### మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తి




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోరుకుంటున్న విద్యార్థుల కోసం ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. ఈ సంవత్సరం ప్రవేశ ప్రక్రియను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా, స్లాట్ బుకింగ్ ప్రక్రియ శనివారం (జూన్ 28) ప్రారంభమై జులై 7వ తేదీ వరకు కొనసాగుతుంది. విద్యార్థులు తమకు అనువైన స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత, జులై 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న ఆప్షన్ల ఆధారంగా, జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్లను కేటాయించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేస్తారు. మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత, రెండవ విడత ప్రక్రియను జులై 25 నుంచి ప్రారంభించనున్నారు. రెండవ విడతలో భాగంగా జులై 26న ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. అదేవిధంగా, జులై 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, జులై 30వ తేదీలోపు రెండవ విడత సీట్ల కేటాయింపును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు ఈ తేదీలను జాగ్రత్తగా గమనించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తిరుమల కల్తీ లడ్డూ కేసు...
# సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..
# పోలీసులకు హైకోర్టు ఆదేశం



అమరావతి: పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది. కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

## విషయం లేనందువల్లే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు

2016 నాటి అజెండా మినిట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆనాటి సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ కేవలం ఇరు రాష్ట్రాలు కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే అన్నారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ ప్రతిపాదననూ ఒప్పుకునేది లేదని కేసీఆర్ ఆనాడే స్పష్టం చేశారని వివరించారు. ఈ నేపథ్యంలో, బనకచర్ల విషయంపై జరగబోయే కేంద్ర జలశక్తి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తన వాదనలను బలంగా వినిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం లేనందువల్లే సీఎం రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. "బేసిన్‌కు, బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసిందని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు కాలేదని, టెండర్లు కూడా పిలవలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంలో బీజేపీ తీరును కూడా హరీశ్ తప్పుబట్టారు. "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా" బీజేపీ నేతల వైఖరి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ జోక్యం చేసుకుని బనకచర్ల ప్రాజెక్టును ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే, బనకచర్ల ప్రాజెక్టు వల్ల నష్టపోయే రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## మంజీరాకు ముప్పు..
# రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, ఆప్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.

# టూరిజం క్యారవాన్‌లను
## జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..
# క్షమాపణ చెప్పాల్సిందే..

బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు. బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్ చేస్తున్నాను. రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు. కానీ, ఎలాంటి యాత్రలు చేపట్టడం లేదు. రాహుల్ ఏదైనా ఒక గ్రామంలో ఒక్కరోజు ఉండగలిగితే.. ఆయన వ్యాఖ్యలను నేను అంగీకరిస్తాను. మీరు ఢిల్లీలో కూర్చుని.. బీహారీలను చూసి నవ్వండి. మాకు ఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం ఇక్కడి రండి అని ఘాటు విమర్శలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా పీకే టార్గెట్ చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్, బీజేపీ, టీడీపీతో సంబంధాలున్నాయి. చివరకు కాంగ్రెస్‌లో చేరి ముఖ్యమంత్రి కాగలిగారు. సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. శ్రమ చేయడం బీహారీల డీఎన్ఏలోనే ఉంది. బీహారీలు శ్రమ చేయడం కోసమే పుట్టారు అంటూ ఆయన మాట్లాడారు. ఆయన ఎందుకు అలా అన్నారు?. బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. బీహారీల ప్రజల పట్ల సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం, అగౌరవం ఉంది. 1989లో అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ బీహార్‌ను అభివృద్ధి కేంద్రంగా మారుస్తానని చెప్పారు. ఆ డబ్బు ఎక్కడికి పోయింది?. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మీరు బీహార్‌కు ఏం చేశారో మాకు చెప్పండి? అని ప్రశ్నించారు. సిక్కులకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ క్షమాపణ చెబితే.. రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి. బీహారీలు శ్రమ కోసమే పుట్టినట్లయితే, మీరు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు? తెలంగాణలో ప్రచారం చేసి అక్కడ మీ ఓట్లు పొందండి. బీహార్‌లో కాంగ్రెస్‌కు ఉనికి లేదు. రాహుల్ గాంధీకి నిజంగా రాజకీయ బలం ఉంటే, ఆయన బీహార్‌లో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలి. లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్ విసిరారు.

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై దాడి జరిగిన ఘటనకు సంబంధించి కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన ముందుగా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, గుడివాడలోని కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సూచనల మేరకు, కొడాలి నాని ఈరోజు గుడివాడ కోర్టుకు హాజరై బెయిల్‌కు అవసరమైన పూచీకత్తు పత్రాలను సమర్పించారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఆయన అనుచరులు 16 మందికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, పోలీసుల విచారణ సమయంలో కొందరు అనుచరులు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడికి పాల్పడినట్లు అంగీకరించారని సమాచారం. ఎన్నికల ఫలితాల తర్వాత దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొడాలి నాని, ఇప్పుడు కోర్టు వ్యవహారంలో గుడివాడకు రావడంతో స్థానిక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఆయన రాక గురించి తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ కొంత సందడి వాతావరణం నెలకొంది.

## ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!



ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో .. ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం... బాబా రామ్ దేవ్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

చంద్రబాబు పనితీరు అద్భుతం

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నట్టల నివారణపై పశు పోషకులకు సూచనలిస్తున్న

### యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ షేక్ కరిష్మా



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): మేకలకు గొర్రెలకు తరచూ వచ్చే నట్టల వ్యాధుల పట్ల మరియు నివారణ పట్ల పశు పోషకులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించిన యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ షేక్ కరిష్మా. శుక్రవారం మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో మండల పశు వైద్యాధికారి డి హనుమాన్ ఆదేశాలతో షేక్ కరిష్మా పశుపోషకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరిష్మా మాట్లాడుతూ పశు పోషకులు ప్రభుత్వ పశు వైద్యాధికారి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు సాగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రమేష్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు, కాకర్ల మాధవ, కాకర్ల జనార్ధన్, నారాయణరావు, పలువురు పసుపు పోషకులు పాల్గొన్నారు

## వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలి

### గౌరరాజు ధనలక్ష్మి -చేగొండి వెంకయమ్మ

### ఐద్వా మహిళా సంఘంఅధ్యక్ష కార్యదర్శులు



రాథోడ్, మధిర, **(నేటి శుభోదయ):** .జూన్ 27 :: ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు మధిరలోని ప్రభుత్వ హాస్పిటల్ సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ నందు పేషెంట్లకు సరిపడా పడకలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బిల్డింగ్ వర్షం కురవడం వల్ల నీళ్లు కారుతున్నాయి తేమగా ఉండటం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేషంట్లకు సరిపడా వసతులు వైద్యం అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన బిల్డింగ్ నిరుపయోగంగా మారిందని అన్నారు. రోగని దారుణ పరికరాలు ఎక్కువ రోజులు పని చేయించకపోవడం వల్ల నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. మధిర ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద హాస్పిటల్ ప్రారంభించకపోవడం మధుర నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. అనంతరం హాస్పిటల్ ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.



## స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలోపేతం చేద్దాం

### నూతన దుకాణాలను నిర్మించిన మార్కెట్ కమిటీ పాలక వర్గం

### ఎమ్మెల్యేలు కసిరెడ్డి,చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిధులుగా హాజరు

### దుకాణాల ప్రారంభంతో వ్యాపారస్థులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి

### ఎమ్మెల్యే కసిరెడ్డి



ఆమనగల్లు,జూన్ 27(నేటి శుభోదయ): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం నూతన దుకాణ సముదాయాలను ఏర్పాటు చేసింది.శుక్రవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,అచ్చంపేట డా.చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిధులుగా హాజరై మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్ తో కలిసి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రూ. 62లక్షలతో 8 నూతన దుకాణ సముదాయాలను మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏర్పాటు చేయటం అభినందించదగ్గ విషయం అన్నారు.ఈ దుకాణాల ప్రారంభంతో,వ్యాపారస్తులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని,స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని భావిస్తున్నామని,దీంతో మార్కెట్ యార్డ్ లో మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపడతాయి.దుకాణ సముదాయాలు ఆధునికంగా ఉండటం వల్ల,వ్యాపారులకు,వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుంది.స్థానికంగా ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తుందని,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,పాలక వర్గం కృషితో మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళద్దామని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ యాట గీత,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్,మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా,ఆమనగల్లు, తలకొండపల్లి మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్,దోకూరి ప్రభాకర్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడుమానయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు,విద్యార్థి సంఘాల నాయకులు,సోషల్మీడియా ఇంచార్జిలు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల కోసం ఇంటి వద్దకే రేషన్ పంపిణీ ప్రారంభం



యాడికి జూన్ 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులకు ఐదు రోజుల ముందే ఇళ్ల దగ్గరకు తీసుకెళ్లి రేషన్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.



జులైలో ఇవ్వాల్సిన రేషను జూన్ 26వ తేదీ నుంచి డీలర్ల ద్వారా పంపిణీ చేస్తారు.మండల కేంద్రంలో వృద్దులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ఆస్మిత్ రెడ్డి ఆదేశాలతో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎండియు వాహనాలను రద్దుచేసి ఇంటి వద్దనే, వికలాంగులకు, వృద్ధులకు రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డీలర్స్ నరసింహ చౌదరి, తాండ్ర విక్రమ్, నీలకంఠ, ఆదినారాయణ, వెంకటేష్,బాలు,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.....

## ఖమ్మం నుంచి యాదగిరిగుట్ట, స్వర్ణగిరికి ప్రత్యేక బస్సు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** భక్తుల కోరిక మేరకు ఖమ్మం ఆర్టీసీ రిజనల్ మేనేజర్ ఆదేశాల మేరకు ఖమ్మం నూతన బస్టాండ్ నుండి 29-06-2025 ఆదివారం ఉదయం 6.30 గంటలకు డీలక్స్ బస్సు ను తెలంగాణ రాష్ట్ర లో అతి ముఖ్యమైన పుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట లక్ష్మినరసింహ స్వామివారి దర్శనం చేపించి , దర్శనం అనంతరం స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి కూడా తీసుకెళ్లి, సాయంత్రం ఖమ్మం లో భక్తులను దింపబడును అని ఆర్ ఎం వివరించారు. ఖమ్మం బస్టాండ్ టు యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనం టు స్వర్ణగిరి దర్శనం టు ఖమ్మం 29 ఆదివారం ఉదయం 6.30 గంటలకు డీలక్స్ కొత్త బస్ ఉంటుంది అని తెలిపారు. చార్జి టికెట్ : పెద్దలకు 700/- రూపాయలు పిల్లలకు: 370 రూపాయలు మాత్రమే భక్తులు ఇంతటి చక్కటి అవకాశాన్ని వినియోగించుకోగలరని మనవి. సంప్రదించవలసిన నెంబర్లు 9136446666 9959225958 7382858084.

## మార్కెట్ కమిటీ దుకాణ సముదాయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ



ఆమనగల్లు,జూన్ 27(నేటి శుభోదయ): ఆమనగల్లు డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాకు ఆహ్వానం లేదని బిఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ తో కలిసి మార్కెట్ కమిటీ శిలాఫలకం ముందు ధర్నా చేయటం జరిగింది.దీనిపై మార్కెటింగ్ శాఖ అధికారులపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.గంప వెంకటేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొత్త సంస్కృతికి తెరలేపుతున్నారని బిఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేయటం జరిగింది.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా కొత్త సంస్కృతికి తెర లేపుతున్నారని అధికారిక కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ సమావేశంగా మార్చి రైతులతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను అవమాన పరుస్తున్నారని ప్రోటోకాల్ పక్కనపెట్టి శిలాఫలకంలో పేరు లేకుండా,ఆహ్వానించకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు డా.పత్యా నాయక్,బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎనిమిది కమర్షియల్ దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత,ఆమనగల్లు మార్కెట్ కమిటీ సభ్యులు,అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తో కలిసి ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా ఉన్న తనను ఆహ్వానించకుండా శిలాఫలకంలో పేరు లేకుండా ప్రోటోకాల్ పాటించలేదని వారు ఆరోపించారు.పక్కనే తలకొండపల్లి మండలానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ ను ఆహ్వానించి తనను ఆహ్వానించకపోవడం మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఎమ్మెల్యే నారాయణరెడ్డి అవివేకానికి నిదర్శనమని వారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించకుండా అప్పటి బిజెపి మున్సిపాలిటీ చైర్మన్,కౌన్సిలర్ల పేర్లను శిలాఫలకంలో పెట్టించి గౌరవించారని ప్రస్తుతం అలా జరగడం లేదని వారు వాపోయారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.65 లక్షలతో 8 కమర్షియల్ దుకాణ సముదాయ నిర్మాణానికి అప్పటి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు 2023 ఆగస్టు నెలలో శంకుస్థాపన చేశారని వారు గుర్తు చేశారు.ఇదే కాకుండా నియోజకవర్గంలో ఎటువంటి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు జరిగినా ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులకు గౌరవం లభించడం లేదని ఎమ్మెల్యే ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రతీ ప్రభుత్వ కార్యక్రమాని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా ప్రోటోకాల్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.ఇలాంటి సంస్కృతి మరల కొనసాగితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.అనంతరం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కు ప్రోటోకాల్ విషయమై ఫిర్యాదు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.అదేవిధంగా సన్న రకం వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రూ,500 బోనస్ ఇంతవరకు రైతుల ఖాతాలో జమ చేయడం లేదని వారు ఆరోపించారు.రైతులకు బకాయి పడ్డ రైతు భరోసాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అరకొరగా ఎకరా నుండి ఐదు ఎకరాల వరకు రైతు భరోసా సాయం చేస్తూ సంబరాలు చేసుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు.ప్రతీ ఎకరాకు రైతులకు బాకీ పడ్డ రూపాయలు 19,000/-ల ను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్యా నాయక్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్,వడ్డె వెంకటేష్,సయ్యద్ ఖలీల్, శ్రీను నాయక్,గుత్తి బాలస్వామి,సైదులు గౌడ్,ఎనుమల్ల రమేష్,పరమేష్,భాస్కర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసుల కృష్ణయ్య,మహేష్ నేత,వడ్డె గణేష్,సతీష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు 40 ఏళ్ల అనుభవం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అండగా నిలిచింది

### సుపరిపాలన లో మొదటి ఏడాది విజయవంతం

### గత పాలకుల అపరిపక్వత పాలనను సరి దిద్దుతున్న ముఖ్యమంత్రి

### రాష్ట్ర పరిస్థితి సంక్షోభంలో ఉన్న సంక్షేమం లో ముందడుగు వేయడం ప్రశంసనీయం

### రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా నిలిచి, ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అండగా నిలిచిన పవన్ కళ్యాణ్

### డివి మనోహర్

(సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ పామూరు)



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో, అవగాహన లేని పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరమైన పరిస్థితికి చేరిందని ఇటువంటి పరిస్థితుల్లో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన అనుభవంతో క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్ర ఆర్థిక స్థితిని రాష్ట్ర భవిష్యత్తును క్రమక్రమంగా సరిదిద్దుతున్నాడని ఈ క్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అండగా నిలిచాడని సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు, విజనరీ లీడర్, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ అన్నారు. అమరావతిలో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ తొలి ఏడాది సాధించిన విజయాలు, సాధించాల్సిన లక్ష్యాలను ఎమ్మెల్యేలకు, ప్రభుత్వాధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి కూటమి ప్రభుత్వ నిజాయితీని నిబద్ధతను రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన అన్నారు.

### ఒక్క బిడ్డకే సరిగా అమ్మ ఒడి ఇవ్వలేకపోయినా వైసిపి ప్రభుత్వం ఎంతమంది బిడ్డలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందించిన కూటమి ప్రభుత్వం

పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులను వారి ఆర్థిక స్థితిగతులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బిడ్డల చదువు కుటుంబానికి భారం కాకూడదు అని ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 13000వంతున రాష్ట్ర ప్రభుత్వం డైరెక్ట్ గా తల్లుల ఖాతాలోకి నగదు జమ చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయమని డివి మనోహర్ అన్నారు. గురువారం పామూరు పట్టణంలోని పద్మావతి అతిథి గృహమునందు కూటమి నాయకులతో , మీడియాతో ప్రత్యేకంగా ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యారవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వాయువేగంతో రోడ్ల నిర్మాణం, బీసీ ఎస్సీ హాస్టళ్ళ నిర్మాణం, ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యాలు పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమం జరగడం ఖాయమని ఆయన అన్నారు.

### ఉగ్ర నరసింహారెడ్డి పేరు వింటే అందరికీ గుర్తొచ్చేది అభివృద్ధి

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరు వినగానే గుర్తుకు వచ్చే అంశం అభివృద్ధి. అభివృద్ధి అంటే ఉగ్ర ఉగ్ర అంటే అభివృద్ధి అనేది మరొకసారి రుజువు చేస్తూ కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాల్లో ఏకకాలంలో భారీ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా కనిగిరి నియోజకవర్గం ఫలితాలను శాసించే పామూరు మండలంలో ఐదు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, బీసీ ఎస్సీ హాస్టల్ ల ఆధునీకరణ, కేజీబీవీ లో గ్రంథాలయ నిర్మాణం, రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బాలికల వసతిగృహం ఇలా పామూరు పట్టణం పై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి కార్యక్రమాలను వెంటవెంటనే ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు.

### సువిశాలంగా మారనున్న పామూరు పట్టణ ప్రధాన వీధులు

నిత్యం ట్రాఫిక్ కష్టాలతో అల్లాడిన పామూరు పరిసర ప్రాంత ప్రజలకు పామూరు గ్రామపంచాయతీ అధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు సైడ్ కాలువలపై ఉన్న నిర్మాణాలను తొలగించే ప్రక్రియను,తీసుకున్న చర్యలను ప్రజలు, వాహనదారులు అభినందిస్తున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో పామూరు పట్టణాన్ని సుందర పట్టణంగా మార్చేందుకు ప్రతిపాదనలు జరుగుతున్నట్లు సమాచారం తెలుస్తుంది.

### చిరు వ్యాపారులకు ప్రత్యామ్నం చూపాలని చిరు వ్యాపారుల గగ్గోలు

రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే చిన్న వ్యాపారులకు అక్రమణల తొలగింపు తో గడ్డు పరిస్థితి ఏర్పడిందని పలువురు చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు చిరు వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ప్రత్యామ్నాయ వ్యాపార మార్గాలు చూపించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

## ఇందిరమ్మ ఇంటికి కోసం ఆత్మహత్యాయత్నం

### కాలం చెల్లిన మాత్రలు మింగిన మహిళ



వైరా,**(నేటి శుభోదయ):** అర్హులైన తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగల పాడు గ్రామానికి చెందిన మహిళ కొనకల్ల ఉషారాణి శుక్రవారం ఆత్మహత్యకి పాల్పడింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నీకు ఇందిరమ్మ ఇల్లు ఎలా వస్తుందంటూ దూషించటంతో తాను ఆత్మహత్యానికి పాల్పడినట్లు బాధిత మహిళ తెలిపింది. గండగల పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు 64 మంది లబ్ధిదారులుగా ఉన్నారు, అయితే 64 మందిలో 30 మంది లబ్ధిదారులు పేర్లను ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేసి అధికారులకు పంపారు. 30 మంది లబ్ధిదారులకు గాను 20 మంది లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లను అధికారులు కేటాయించారు. దీంతో నిరుపేదలకు ఇల్లు మంజూరు కాలేదు. గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటున్న ఉషారాణికి ఇల్లు మంజూరు కాలేదు. ఈ విషయమై శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడిని తాను కలిసి మాట్లాడినట్టు ఉషారాణి చెబుతుంది. ఆ సమయంలో ఆ నాయకుడు నన్ను దూషించాడని అందుకే ఆత్మహత్యకు ప్రయత్నించానని బాధిత మహిళ తెలిపింది. శుక్రవారం ఉదయం ఉషారాణి తన ఇంట్లో కాల పరిమితి ముగిసిన జ్వరం బిపి తదితర మాత్రలు అన్నిటిని కలిపి వేసుకొని ఆత్మహత్యానికి పాల్పడింది. వెంటనే గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన వైరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం 108 వాహనాల్లో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా గండగల పాడు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రజలు వైరా మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసి తమ గోడును వెళ్ళబుచ్చారు. తమకు వెంటనే ఇందిర ఇండ్లు మహిళలకు కేటాయించాలని గ్రామస్తులు మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం నిరసన




వైరా,**(నేటి శుభోదయ):** వైరా మున్సిపాలిటీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీలో దశాబ్ద కాలంగా నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరీలో పేదలకు అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతనపు చలపతి, సుంకర సుధాకర్ , మచ్చ మణి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ తండ్రి మరణం తీరని లోటు

### గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు డా. పత్య నాయక్



ఆమనగల్లు,జూన్27(నేటి శుభోదయ): ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు,ఎస్సీ,ఎస్టీ కమీషన్ రాష్ట్ర మాజీ సభ్యులు రాంబాల్ నాయక్ తండ్రి గోప్యా నాయక్ గురువారం నాడు మరణించటం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు,గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు డా.పత్య నాయక్ వారి నివాసమైన కేశంపేట మండలం పోడగుట్ట తాండకు వెళ్ళి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ కుటుంబం మనో ధైర్యాన్ని కోల్పోవద్దని వారికి గిరిజన సంఘాలు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ కు నూతన సహాయ కమిషనర్

### వరంగల్ నుండి ఖమ్మంకు బదిలీపై వచ్చిన అనిల్ కుమార్



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు కార్పొరేషన్ సహాయ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా శుక్రవారం మేయర్ పునుకొల్లు నీరజ ని కలిసి మొక్కలు అందించారు. ఖమ్మం నగరాన్ని అందమైన నగరంగా తీర్చిదిద్దేందుకు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని మేయర్ అన్నారు.

## టకేయూ డిగ్రీ ఫలితాలలో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనం





ఖమ్మం,(నేటి శుభోదయ): స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులు నిన్న కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటించిన ఆరవ సెమిస్టర్ ఫలితాలలో బీఎస్సీ (బిటి జెడ్ సి) విభాగంలో ఎం లిఖిత గౌడ్ 9.18 బీఎస్సీ మ్యాథ్స్ విభాగంలో కే పావని 9.12, జి జ్ఞాపిక 9.02 , వి శ్రావణి 8.88, జి రాధిక 8.88 బీకాం విభాగంలో లో డి తేజశ్రీ 9.0,జే చైతన్య 8.82, జి వాసు 8.80 బి ఏ విభాగంలో జి కుసుమ 8.0, అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పి ఉషా కిరణ్ కుమార్ తెలియజేశారు. వీరితోపాటు సుమారు 450 మంది పైగా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల నుండి అవుట్ స్టాండింగ్ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కవితా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ రాధాకృష్ణమూర్తి పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రోజా రాణి, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఆదివారం చొప్పకట్లపాలెంలో ఇంప్రూవ్ యువర్ డే క్లాస్

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

బోనకల్, (నేటి శుభోదయ): ఈనెల 29న ( ఆదివారం) చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంప్రూవ్ యువర్ (డే మీ రోజును మెరుగుపరచుకోండి) అనే మనో వైజ్ఞానిక శిక్షణ తరగతి నిర్వహించడం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు విద్యార్హత, వయోపరిమితి నిబంధనలు లేవు. ఎంట్రీ ఫీజు లేదు. భోజనం, టీ ఏర్పాటు ఉచితం. ఈ శిక్షణలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు ముందుగా పేరు నమోదు చేసుకోవాలి. ఉదయం 10.30 గం లకల్లా చొప్పకట్లపాలెం స్కూల్ వద్దకు చేరుకోవాలి. పాల్గొనేవారు నోట్ బుక్, పెన్ తెచ్చుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. పేరు నమోదు చేసుకునేందుకు 98668 33685 నెంబర్ కు కాల్ చేయాలి. ముందుగా నమోదు చేసుకున్న 100 మందికి మాత్రమే అవకాశం ఉంటుంది.

## సింగరేణి మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం : ప్రజల ఆవేదన

### ౧- సర్టిఫికెట్లు పేరుకుపోతున్న దుస్థితి

కారేపల్లి,(నేటి శుభోదయ): ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, అధికారుల కొరత కారణంగా స్థానిక గ్రామపంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, భూభారతి వెరిఫికేషన్, రేషన్ కార్డులకు సంబంధించిన ఆన్‌లైన్ సర్టిఫికెట్ల జారీలో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. మండలంలో కేవలం ఒక్క రెవెన్యూ అధికారి మాత్రమే ఉండటంతో, ఆయన చెప్పిందే శాసనంగా మారి, ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. మూడు నెలలుగా మండల కార్యాలయంలో సర్టిఫికెట్ల దరఖాస్తులు పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. బడాబాబులు, పైరవీలు లేకుండా దరఖాస్తులు కదలని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఒక్క అధికారి వల్ల పనులు సకాలంలో జరగడం లేదు. రోజూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాం,” అని ఓ గ్రామస్థుడు వాపోయాడు. ఈ నేపథ్యంలో, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఎప్పుడు జారీ అవుతుందన్న ఆందోళన కూడా ప్రజల్లో నెలకొంది. గతంలో హైకోర్టు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ, ఇంకా స్పష్టత లేకపోవడం గమనార్హం. ప్రజల ఇబ్బందులను గమనించిన స్థానికులు, అధికారులు వెంటనే మరో రెవెన్యూ అధికారిని నియమించి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. “ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోవాలి. అధికారుల కొరతను తీర్చి, పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి,” అని స్థానిక నాయకుడు ఒకరు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సమస్యలను తీవ్రంగా పరిగణించి, సింగరేణి మండలంలో రెవెన్యూ సేవలను సమర్థవంతంగా అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## డివికే అన్నను స్మరించుకోవడం అంటే ఆయన ఆశయాలకు పదును పెట్టడమే

### డివికే అన్న స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మిద్దాం

### సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూన్27(నేటి శుభోదయ): డివికే అన్నను స్మరించుకోవడం అంటే ఆయన ఆశయాలకు పదును పెట్టడమేనని,డివికే అన్న స్ఫూర్తితో బలమైన విప్లవోద్యనాలను నిర్మిద్దామని సీపీఐ(ఎం.ఎల్ )మాస్ లైన్ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు.శుక్రవారం సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర కార్యదర్శి డీవీ.కృష్ణ 3వ,వర్ధంతి సభను నిర్వహించారు.ముందుగా డివి.కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా కమ్యూనిస్టులు తమ పంథా మార్చుకోవాలని సుదీర్ఘ కాలం పాటు పోరాడి శాస్త్రీయ సోషలిజం అన్న సిద్ధాంతాన్ని రూపొందించిన గొప్ప విప్లవ సిద్ధాంత కర్త అన్నారు.ప్రజలే చరిత్ర నిర్మాతలని ప్రజల పాత్ర లేని విప్లవాలు విజయవంతం సాధించావని ప్రజల్లో మమేకమై విప్లవ పోరాటాలు నిర్మించాలని ప్రజాతంత్ర విప్లవ సిద్ధాంతం అందించిన ప్రజాపంథా మార్గదర్శకుడు అన్నారు.ప్రజా సంఘాల అవసరాన్ని గుర్తించి ప్రజా సంఘాల నిర్మాణానికి పూనుకోవాలని గట్టిగా పోరాడిన గొప్ప విప్లవ మేధావి అన్నారు.డివి.కృష్ణను స్మరించుకోవడం అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే అన్నారు.బలమైన విప్లవోద్యమాలను నిర్మించడమే ఆయనకు నివాళులు అర్పించినట్లన్నారు.ఈ కార్యక్రమానికి ముందు గ్రామంలో గల ఎర్రజెండాను ఎగరావేశారు.సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ మండల నాయకులు కామ్రేడ్.జి.బాల్ రెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ,ఆర్మూర్ డివిజన్ నాయకులు బి.దేవారం,ఎస్. సురేష్,ఆర్.రమేష్ లు ప్రసంగించగా జిల్లా,డివిజన్ నాయకులు బి.కిశోర్,ఆర్. దామోదర్,జి.సాయరెడ్డి,బి. బాబన్న,ఎం.లింబాద్రి,ఇ. రమేష్,జి.ఎర్రన్న,వి. భూమాగౌడ్,ఎం.మోహన్, ఎస్.కిశోర్,ఎం.అనిస్,కే. రాంజీ,కే.కిరణ్,ఎం.సాధుల్ల, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు చిత్తు



ఖమ్మం,(నేటి శుభోదయ): ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన ముప్పులలో మత్తు పదార్థాల వ్యసనం అత్యంత ప్రమాదకరమైనది.ఇది కేవలం వ్యక్తిని మాత్రమే కాకుండా,కుటుంబాన్ని, సమాజాన్ని,దేశాన్ని కూడా అస్థిరతవైపు నడిపించే శక్తి కలిగిన మానవ వ్యతిరేక సంక్షోభం.మానవుని శరీరాన్ని హరించి మనసుని మసిచేసి ఆశలను ఆశయాలను నాశనం చేస్తుంది. ముఖ్యంగా యువత ఈ మాయాజాలంలో పడిపోయి వాస్తవికత నుంచి తప్పించి తాత్కాలిక మత్తుకు బానిసలవుతున్నారు.ఈ తరుణంలో యాంటీ డ్రగ్స్ ఉద్యమం ఆవశ్యకతను అత్యంత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మాదక ద్రవ్య వ్యసనాన్ని నియంత్రించడానికి ప్రభుత్వంతోపాటు,పౌరులు, ప్రజలు,విద్యాసంస్థలు, ఎన్జీవోలు,తల్లిదండ్రులు కలిసి సమిష్టిగా పని చేయాల్సిన తరుణం ఆసన్నమైంది. డ్రగ్స్ శరీరంపై మనసుపై ప్రభావం చూపే రసాయనిక పదార్థాలు ఇవి వైద్య విభాగంలో సరైన మోతాదులో ఉపయోగిస్తే ప్రయోజనం.అధిక మోతాదులోనూ లేదా అనవసరంగా వాడితే శారీరక,మానసిక,సామాజిక విధ్వంసానికి దారితీస్తాయి. ముఖ్యంగా యువత ఉత్సాహం పేరుతోనో,మిత్రులు ఒత్తిడితోనో, ఆత్మవిశ్వాస లోపం,కుటుంబ సమస్యలు,సామాజిక మీడియా ప్రభావం వంటి పలు కారణాలతో సరదాగా మొదలైన అలవాటు వ్యసనంగా మారి సంక్షోభంలోకి నెట్టివేసి చావు వరకు తీసుకెళ్తాయి.డ్రగ్స్ వాడటం వల్ల శక్తిహీనంగా అనిపించడం,ఆకలి తగ్గడం, రక్తపోటు పెరగడం,కిడ్నీలు,కాలేయం దెబ్బతినడం,నిద్రలేమి వంటి శారీరక సమస్యలు,ఆత్మవిశ్వాస లోపం,అధిక ఒత్తిడి, గందరగోళం,డిప్రెషన్ ఆత్మహత్య చేసుకోవాలనే మానసిక సమస్యలకు,చదువు పట్ల ఆసక్తి తగ్గిపోవడం,మతిమరుపు, ఏకాగ్రత లోపం వంటి బుద్ధి మాంద్య సమస్యలకు, తల్లిదండ్రులు స్నేహితులతో సంబంధాలు తెగిపోవడం, ఒంటరితనానికి గురవటం,నేర ప్రవర్తనలోకి జారిపోవడం వంటి సామాజిక సమస్యలకు,డ్రగ్స్ కోసం అధిక ఖర్చు వల్ల కుటుంబ ఆర్థిక స్థితి దెబ్బ తినడం,పని సామర్థ్యం తగ్గిపోవడం వల్ల ఉపాధి కోల్పోవడం వంటి ఆర్థిక ప్రభావాలకు గురై,మంచి చెడు మధ్య తేడా గుర్తించలేకపోవడం జీవిత విలువలు మర్చిపోవడం తప్పుదారిలో నడవడం వంటి దుష్ప్రభావాలకు దారి తీసే ఆస్కారం ఉంది. డ్రగ్స్ బారిన పడకుండా అవి లభించే ప్రదేశాలకు వ్యక్తులకు దూరంగా ఉండాలి.సానుకూల ఆలోచనలు కలిగిన మిత్రులతో సమయం గడపాలి.వ్యాయామం, ధ్యానం, సంగీతం,పఠనం, చిత్రకళ,కవిత్వం వంటి ఏదో ఒక సృజనాత్మక, ఆరోగ్యవంతమైన అలవాట్లను అభివృద్ధి చేసుకోవాలి.ఒత్తిడి సమయాల్లో బాధల్లో నమ్మకమైన వ్యక్తులతో మాట్లాడటం నేర్చుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించాలి.తిట్టకుండా ప్రేమతో మార్గనిర్దేశం చేయాలి. చిన్నప్పటినుండి మానవీయ విలువలు మంచి చెడు మధ్య తేడాలు నేర్పాలి.స్వీయ నియంత్రణ,స్నేహితుల ఎంపిక గురించి అవగాహన కల్పించాలి.కుటుంబంలో సానుకూల వాతావరణం కల్పించాలి. డ్రగ్స్ బానిసత్వం నుండి బయటపడడానికి ఆత్మవిశ్వాసం-సంకల్పం-సహాయం తీసుకునే ధైర్యం అత్యంత కీలకం.ప్రతి చిన్న ప్రయత్నం గొప్ప మార్పుకు నాంది కావచ్చు.వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే నషా ముక్త్ భారత్ గా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉంది.డ్రగ్స్ ని వదిలిపెడదాం - డ్రీమ్స్ ని ఆచరణలో నిజం చేద్దాం అని లివిన్ స్టన్ పి జి టి సోషల్ స్టడీస్ ఎం జె పి రఘునాథపాలెం వివరించారు.

## ఒక్క అధికారి భారంతో రెవెన్యూ సేవలు నిలిచిన సింగరేణి మండలం

### ప్రజల్లో తీవ్ర ఆగ్రహం



కారేపల్లి,(నేటి శుభోదయ): ఖమ్మం జిల్లా, సింగరేణి మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు తలనొప్పిగా మారింది. ఒక్క తహసీల్దార్ ఆధ్వర్యంలో మొత్తం మండలాన్ని నడిపించే ప్రయత్నం చేస్తున్న అధికారులు, ప్రజల అవసరాలు పక్కన పడేస్తున్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, భూభారతి వెరిఫికేషన్లు, రేషన్ కార్డుల అప్లికేషన్లతో రెవెన్యూ కార్యాలయం గోదాముగా మారింది. మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వేల సంఖ్యలో పేరుకు పోయాయని స్థానికులు వాపోతున్నారు. “ప్రతిరోజూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాం. పైరవీలుంటేనే పని జరుగుతోంది. మాకెవ్వరూ పట్టించుకోవడం లేదు,” అని ఓ గ్రామస్థుడు ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానిక నేతలు మాట్లాడుతూ, “ప్రభుత్వం అధికారుల కొరతను తీర్చకపోతే ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి వస్తుంది. తక్షణంగా మరో రెవెన్యూ అధికారిని నియమించాలి,” అని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలు ఏర్పడుతున్నాయి. గతంలో హైకోర్టు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినా, ఇప్పటికీ అమలు కాకపోవడం ప్రజల్లో మరింత అసంతృప్తికి దారి తీస్తోంది. సింగరేణిలో రెవెన్యూ సేవలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి, సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలు నిరసన బాట పడతారని హెచ్చరిస్తున్నారు.

## ఊంజల్ సేవ, పవళింపు సేవ లో పాల్గొన్న

### పామూరు పట్టణ ప్రముఖులు, భక్తులు





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): శ్రీ మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవం, రథోత్సవం ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పామూరు పట్టణంలో వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం గురువారం స్వామివార్ల కు 16 రోజుల పండుగ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఊంజల్ సేవ, పవళింపు సేవ నిర్వహించారు. అనంతరం ఉభయ దాత తడికమళ్ళ వెంకట సుబ్బారావు దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు

## ఖమ్మం లో రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు




ఖమ్మం,(నేటి శుభోదయ): తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం ,10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం,ఉద్యమకారులకు పెన్షన్,హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మం లో ని స్థానిక మయూరి సెంటర్ నందు శుక్రవారం రాస్తారోకో నిర్వహించడం జరిగింది. సోనియా గాంధీ ఇచ్చిన 6 వ గ్యారెంటీ ని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే. వి. కృష్ణారావు, జిల్లా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే. వి. కృష్ణారావు,





జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్,పగడాల నరేందర్ ,లింగనబోయిన సతీష్,జడల వెంకటేశ్వర్లు, నెల్లూరి అచ్యుతరావు, బచ్చల పద్మా చారి,పాలకుర్తి కృష్ణ, ఎల్ హెచ్ పి ఎస్ చౌహాన్, సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు, మేకల శ్రీనివాస్, దేవిరెడ్డి విజయ్,గాదె లక్ష్మీనారాయణ, ఎస్కే సైదా,సిహెచ్ సీతామహాలక్ష్మి,ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి,తీగల సతీష్,పునుకుల కోటేశ్, బత్తిని మధు గౌడ్,బురాన్, అసిఫ్ అహ్మద్,కోడిరెక్క ఉమాశంకర్,నెమలికొండ వంశీ,చావ రమేష్,వాసీం ఖాన్,ఈదుల రాజేష్,బెల్లంకొండ చైతన్య,బాణోత్ రమేష్,దరిపల్లి వీరబాబు,బాలకృష్ణ,కొమ్ము కృష్ణ,కొరివి ధనలక్ష్మి, గ్లోరి,పోతురాజు రమ దేవి,మరియకుమారి, ఎస్ కే నాగుల్ మీరా,రెడ్డి,అశోక్ సింగ్,గాజుల రవి,చల్లపల్లి అజయ్,అలవాల నాగేశ్వరరావు, మహంకాళి ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి ఖమ్మం రూరల్ సిపిఐ మండల కార్యదర్శిగా పుచ్చకాయల సుధాకర్



ఖమ్మం రూరల్, (నేటి శుభోదయ): ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి కలిపి గూడూరు పాడుకు చెందిన పుచ్చకాయల సుధాకర్ ముచ్చటగా మూడోసారి సిపిఐ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శిలుగా ఉన్న రంగారావు( మద్దులపల్లి), చెరుకుపల్లి భాస్కర్( ఏదులాపురం), కాలింగి మోహన్ రావు( కామంచికల్), బానోతు రామ్మూర్తి ( కస్నా తండా) ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన సిపిఐ 14వ మండల మహాసభలో ఈ మేరకు నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తొలుత ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి బాడీని ఎన్నుకున్నారు. కాగా వారి ప్రతిపాదన మేరకు మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు నియామకమయ్యారు. నూతనంగా ఏర్పాటైన బాడీ మూడు సంవత్సరాలు కొనసాగనుంది.

## పాలేరు రిజర్వాయర్ వద్ద సాగర్ ఎడమ కాలువ ఈటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### - తెలంగాణ రైతు సంఘం

### ప్రభుత్వం నిర్లక్ష్యం తో కాలము నేత్తి మీదకు వచ్చిన ఈటి నిర్మాణం పూర్తి చేయలేదు

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



కుసుమంచి,(నేటి శుభోదయ): పాలేరు రిజర్వాయర్ దిగువు భాగాన సాగర్ ఎడమ కాలువ ఈటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాది నేని రమేష్, బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా బృందం గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు శిధిలమైన ఈటి పును నిర్మాణం పనులు పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత సెప్టెంబరులో మట్టి కట్టలు పోసి సాగు నీరు సరఫరా చేశారు అని ఏప్రియల్ 15 సాగర్ జలాలు సరఫరా నిలుపుదల చేసిన ప్రభుత్వం కనీసం రెండు నెలల పది రోజులు అవుతున్నా ఈటి నిర్మాణం పూర్తి చేయలేదు అని అన్నారు, ప్రభుత్వం ఆలస్యం గా టెండర్లు పిలవడం మూలం గా నిర్మాణం అలస్యం అవుతుంది అని అన్నారు. గత సెప్టెంబర్ లోనే ఈటీ నిర్మాణం శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినప్పుడు టెండర్ల ప్రక్రియ ఎందుకు ఆలస్యం జరిగిందని వర్షాకాలం సీజన్ ప్రారంభమై జిల్లాలో వరి నాట్లు ప్రారంభమై సాగర్ జలాలు సరఫరా చేయాల్సి న సమయం లో ఈటి పనులు మొదలు పెట్టడం సరికాదని అన్నారు. జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ పైన ఉన్న ప్రాజెక్టులకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు కు సాగు నీరు అందించేందుకు ఈటి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బిక్కసాని గంగాధర్, చింత నిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ, తూళ్లూరు నాగేశ్వరరావు, మల్లెల సన్మధరావు, తోటకూర రాజు, చెరల రాధాకృష్ణ,వేన్ను ఉపేందర్, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వజ్జా రామారావు,సంక్రాంతి పురుషోత్తం, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అరుదైన ఆపరేషన్ల కి నెలవుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

### విరిగిన దవడకి శస్త్రచికిత్స చేసి అతికించిన వైద్యులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 27, (నేటి శుభోదయ): సుమారు ఇరవై రోజుల కిందట పాల్వంచ మండలం లోని జగన్నాథపురం గ్రామం నుండి చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. తీవ్ర ఇబ్బందులతో పాల్వంచ ఆసుపత్రి కి రాగా డా వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడ బొక్కను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మంచి చికిత్స అందించారు. నేడు దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపాడు. జిల్లాలో ఇటువంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు.సుమారు లక్ష రూపాయలు విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాల కు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డా వంశీ కృష్ణ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు.



## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### ఈ నెల 29 న కరీంనగర్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం

### అధిక సంఖ్యలో మాదిగలు తరలి రావాలి



మంథని, జూన్-27 (నేటి శుభోదయ): మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం పోస్ట్ ర్ ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ జాతి ని గుర్తించి ఏ, బి, సి, డి వర్గీకరణ చేసి జిఓ ను కూడా జారీ చేయడం జరిగింది. అదే విధంగా మాదిగలను గుర్తించి మంత్రి పదవి కూడా ఇవ్వడం సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి గారికి,రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ నెల 29 న కరీంనగర్ లో మన మాదిగ జాతి బిడ్డ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఇటీవల మంత్రి పదవి వచ్చిన సందర్భంగా మన మాదిగల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మాదిగ అందరూ రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతగా అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బాణయ్య,ఏబిసిడి ఉద్యమ మాదిగ నాయకులు అడ్డురి సంపత్,మాదిగ నాయకులు పాల్గొన్నారు.

## అన్నవరం వంతెన నిర్మాణ పనులను ముమ్మరం!...

### ఇచ్చినహామీ నిలబెట్టుకున్న కూటమిప్రభుత్వం!...

### తెలుగుదేశంపార్టీ నాయకులు బొర్రా నరేష్ కుమార్!...



వి.ఆర్.పురం,జూన్27(నేటి శుభోదయ ప్రతినిధి): అన్నవరం వాగుపై వంతెననిర్మాణం చేస్తామని,ఇచ్చినహామీని కూటమిప్రభుత్వం తూచతప్పకుండా నిలబెట్టుకుందని,తెలుగుదేశంపార్టీ నాయకులు బొర్రా నరేష్ కుమార్, స్పష్టంచేశారు.శుక్రవారం!అన్నవరం వాగుపై వంతెననిర్మాణపనులు జరుగుతున్నప్రదేశాన్నిఆయన పరిశీలనచేశారు. వంతెననిర్మాణ పనుల కుసంబంధించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంతెన నిర్మాణపరిస్థితి వరదలు వచ్చే అవకాశం ఉంటే ఏలా ఉంటుందో పరిస్థితి వివరంగా చెప్పారు. ఈఅన్నవరంవంతెననిర్మాణంతోసుమారు 50 గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆయనవివరించారు. చింతూరు, నుండిరహదారి సౌకర్యం అన్నీ వేళలా ఇబ్బందిలేకుండా! రవాణా



సౌకర్యాలు మెరుగు పర్చేందుకు కూటమిప్రభుత్వం సాహసోపేతమైననిర్ణయం తీసుకుందనిఆయన చెప్పారు. గతంతోపోలిస్తే!రోడ్లు,విద్యుత్ త్రాగునీరు, సదుపాయాలు కూటమిప్రభుత్వంలో అందుబాటులోకి వచ్చాయని అభివృద్ధి అంటే ఏంటో 365 రోజుల్లో కూటమి ప్రభుత్వంలో చేసి చూపెట్టారని ఇది కథా! ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,విజన్ అని ఆయన ఆనందంవ్యక్తంచేశారు.అభివృద్ధి, సంక్షేమం,రెండుకళ్ళుగా! పాలన సాగు





తుందనడంలో ఏలాంటి సందేహం లేదని! ఆయనస్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,అంటేనే అభివృద్ధిని చేసి చూపెట్టారని ఆయన చెప్పారు. చింతూరు,మండలం నుండి వరరామ చంద్రాపురం,రేఖపల్లి వరకు రోడ్డుఅద్భుతంగాఉందని ప్రజల సౌకర్యార్థం అన్నవరం వంతెన నిర్మాణమని ఆయన స్పష్టంచేశారు. త్వరలో వంతెన నిర్మాణ పనులు పూర్తిచేసి,ఏజెన్సీప్రజల కల సాకారం చేస్తామన్నారు.

## దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

### ఆత్మీయ సమ్మేళనంలో టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య



**నేలకొండపల్లి,(నేటి శుభోదయ):** దివ్యాంగుల హక్కుల సాధన కోసం క్షేత్ర స్థాయి లో ఉద్యమించాలని భారత తెలంగాణ దివ్యాంగుల సమితి, టీడీ జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పిలుపునిచ్చారు. మండలం లోని పైనంపల్లి లో శుక్రవారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దివ్యాంగులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యల పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సూచించారు. గతంలో సంఘం చేసిన ఆందోళనలు స్పూర్తిదాయకం అన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవ్యాంగులకు సీట్లు కటాయించాలని కోరారు. మండల కేంద్రం



పోరాడి కార్యాలయం నిర్మాణం కోరకు స్థలం సాధించామని పేర్కోన్నారు. అదే స్పూర్తితో భవనం నిర్మాణం కోరకు సమిష్టిగా కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సంఘం జేఏసీ నాయకులు రామకృష్ణ, చారీ, వెంకటేశ్వర్లు, సైదా, బ్రహ్మం, సఫియా, రాము, భద్రయ్య, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేడు ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలని

### అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ డిమాండ్




ఇబ్రహీంపట్నం జూన్ 27 ( నేటి శుభోదయ): మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు వైద్యం కోసం ప్రతిరోజు 70 మంది రోగులు ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. తుర్కగూడ, కప్పపహాడ్, ఎలిమినేడు, మాదాపురం, జబ్బర్ గూడ, పోచారం గ్రామాల నుంచి వస్తున్నారని తెలిపారు. కానీ వచ్చే రోగులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సరిపడా సిబ్బంది ఉన్న అటెండర్ లేరన్నారు. వెంటనే ఎలిమినేడు ఆసుపత్రికి అటెండర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్యం పేదలకు అందరి ద్రాక్షగా మారిందన్నారు. కనుక పేదల కోసం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలకు సౌకర్యాలు పెంచి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి దేవరకొండ ఇందిరా పాల్గొనడం జరిగింది.

## సామ్రాజ్యవాద అధిపత్యం, దోపిడీ కోసమే అమెరికా దాడులు

### మతతత్వ రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదం

### హామీల అమలుకు విస్తృతంగా పోరాటాలు చేయాలి

### నిధులు లేక దివాళా తీసిన గ్రామ పంచాయతీలు

### స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**వైరా,(నేటి శుభోదయ):** అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యం, ప్రపంచ సహజ వనరుల దోపిడీ కోసం యుద్ధాలను ప్రోత్సహించి




అంతర్జాతీయంగా ఉద్రిక్తతలకు పెంచుతుందని, ఇరాన్ ను ధ్వంసం చేసి పచ్చిమాసియాపై ఆధిపత్యం సాదించి చమురు వనరులను



దోచుకుని ప్రపంచంపై పెత్తనం చేయాలని అమెరికా కుట్ర చేస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు విమర్శించారు. శుక్రవారం వైరా మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ(ఎం) వైరా మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించి "పార్టీ రాజకీయ తీర్మానం" పాఠ్యాంశం బోధించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ దాడులకు ఇరాన్ బయపడి లొంగకుండా ఎదురుతిరిగి ఉధృతంగా దాడులు చేయడంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు జరగడంతో సామ్రాజ్యవాదులు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నారని అన్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలు భారత దేశం భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారాయని, మతం ముసుగులో అదికారంలోకి వచ్చిన బిజెపి దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతుందని, మతోన్మాదం పెంచుతూ రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించడమే ప్రధాన ఎజెండా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందిందని, రుణమాఫీ, రైతు భరోసా అందరికి అందలేదని, ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు 12,000, మహిళలకు 2,500, పెన్షన్లు 4 వేలు ఇవ్వాలేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న కాలంలో విస్తృతంగా పోరాటాలు చేయాలని అన్నారు. 18 నెలలుగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపక పోవడం వలన నిధులు లేక గ్రామ పంచాయతీలు దివాళా తీసాయని, పారిశుధ్యం పనులకు డబ్బులు లేక గ్రామాలు విలవిల ఆడుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం "మతం- మతోన్మాదం" పాఠ్యాంశం జిల్లా అకడమిక్ సేల్ సభ్యులు బోడపట్ల రవీందర్ బోధించారు.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తుందన్నారు. మతోన్మాదం రెచ్చగొడుతూ మనుషులను ఉన్మాదులుగా మార్చుతుందని, ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులను దేశ ద్రోహులుగా, శత్రువులుగా సృష్టిస్తున్నారని అన్నారు. మతోన్మాదం, ప్రజల సమస్యలపై విసృతంగా రాజీలేని పోరాటాలు చేయాలని అన్నారు. రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. తరగతులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట



నాగేశ్వరరావు, తూము సుధాకర్, మండల నాయకులు శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, బాజోజు రమణ, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, కిలారు శ్రీనివాసరావు, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, బాణాల వెంకట్రావమ్మ, జర్రీపోతుల పుష్పరాజ్యం, మేడా శారాబంది, గుడిమెట్ల మోహనరావు, సీనియర్ నాయకులు, పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, నర్వనేని చిన్న సత్యనారాయణ, మాగంటి సుందరమ్మ, రుద్రాక్షుల వెంకటాచారి, కారుమంచి పాల్, కారుమంచి సుధాకర్, బాణాల కృష్ణమాచారి, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ మజీద్ బి, షేక్ రేహనా, షేక్ బిలాల్, షేక్ జినిమియా, నల్లమోతు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ మంత్రి

### రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుంది

### ఎన్నికల హామీలను ఒకొకటిగా నెరవేరుస్తూ వస్తున్నాం

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి

### రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని/మహాదేవ్ పూర్, జూన్-27( నేటి శుభోదయ): దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



బాబు అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని




తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## 212, 217 బెటాలియన్ల కంపెనీ ఫీల్డ్ హాస్పిటల్‌ను సందర్శించిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

### మరియురాజేష్ కుమార్ పాండే,




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 27, (నేటి శుభోదయ), డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆప్స్ రేంజ్ కొంటా) సూరజ్ పాల్ వర్మ మరియు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ కుమార్ పాండే, కిష్టారామ్ యాక్సిస్‌లోని 212 మరియు 217 బెటాలియన్ల కంపెనీలు మరియు ఫీల్డ్ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్



పోలీస్ (ఆప్స్ రేంజ్ కొంటా) సూరజ్ పాల్ వర్మ కంపెనీ సిబ్బందికి మాట్లాడుతూ, కర్రెగుట్ట మరియు ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న వివిధ నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల లో నక్సలైట్లకు వ్యతిరేకంగా దళం యొక్క ఇంటెన్సివ్ ఆపరేషన్ నక్సలైట్లలో భయానక పరిస్థితిని సృష్టించిందని మరియు ఇప్పుడు వారు దళంలోని చిన్న బృందాలపై దాడి చేయడానికి మరియు . ఎల్ ఇ డి లను అమర్చడం ద్వారా దళానికి హాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దీనితో పాటు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కూడా కంపెనీ కమాండర్‌ను తన కంపెనీ ఆపరేషన్ ప్రాంతంలో ఇంటెన్సివ్ ఆపరేషన్లు నిర్వహించాలని మరియు గ్రామస్తుల మధ్య పరస్పర సమన్వయాన్ని సృష్టించాలని ఆదేశించారు. ఈ రోజుల్లో నక్సల్స్ అమాయక గ్రామస్తులను మరియు లొంగిపోయిన నక్సల్స్‌ను చంపడానికి సంబంధించిన అంశాలను కూడా ఆయన చర్చించారు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో విషపూరిత పాములు మరియు కీటకాలు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సూరజ్ పాల్ వర్మ, అధికారులు మరియు అన్ని కంపెనీ కమాండర్లకు వర్షాకాలంలో ఈ ప్రాంతంలో మరిన్ని ఆపరేషన్లు ఉండాలని వివరించారు, ఎందుకంటే వర్షాకాలంలో నక్సలైట్లు తమ శిక్షణను రిఫ్రెష్ చేస్తారని మరియు వారికి వారి శిక్షణను రిఫ్రెష్ చేసుకునే అవకాశం ఇవ్వకూడదని డైరెక్టరేట్ జనరల్ తెలియజేశారు మరియు మరిన్ని ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా నక్సలైట్లను మన ప్రాంతం నుండి దూరంగా ఉంచాలని సూచించారు. దీనితో పాటు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (కొనసాగింపు శ్రేణి) సూరజ్ పాల్ వర్మ మరియు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ శర్మ పాండే కూడా ఫ్ ఓ బి దుబ్బమార్కాలో మినీ స్విచ్‌ల హ్యాంగర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా, 217 బిఎన్ కమాండెంట్ విజయ్ శంకర్, 212 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ గజేంద్ర బహదూర్ సింగ్, 212 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ దినేష్ కుమార్, 217 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ వీరేంద్ర కుమార్ మరియు 212 బిఎన్ డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ కుమార్ శర్మ, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లు కూడా పాల్గొన్నారు.

## ములుకుదురు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్..



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు, మాచవరం, చింతలపూడి గ్రామాల పంచాయతీ కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు ను జిల్లా అధికారులు సస్పెన్షన్ చేసినట్లు పొన్నూరు ఎంపీడీవో చంద్రశేఖర్ శుక్రవారం మీడియాకు తెలిపారు. 3 గ్రామ పంచాయతీ నిధులు రూ.10.41 లక్షలు ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా దుర్వినియోగం చేశాడని విచారణలో తేలిందన్నారు. జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారి వి నాగ సాయికుమార్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు..

## ఆషాఢ మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



యాడికి జూన్ 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళల చేత ఆషాడ మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి గోరింటాకుతో అలంకరణ చేశారు. ప్రతి శుక్రవారం లాగానే ఈ శుక్రవారం కూడా ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, సాయంత్రం లలితా సహస్రనామావళి, మణిద్వీప వర్ణన, రథోత్సవం , మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని ఆర్యవైశ్య సంఘ పెద్దలు తెలిపారు...

# స్థానిక ఎన్నికలలో మరోమారు పట్టు సాధించాలి

## సోసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం



నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** స్థానిక సంస్థల ఎన్నికలలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ తో పాటు, ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ మరో మారు విజయం సాధించి పట్టు సాధించాలని సోసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం సూచించారు. మండల కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కాంగ్రెస్ కు కంచుకోట అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఇంటింటా తిరిగి వివరించాలని సూచించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ పాటు, మూడు ఎంపీటీసీలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులువిజయం సాధించేలా పని చేయాలని సూచించారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా ముందుకు సాగాలని సూచించారు. ఇక నుంచి ప్రతీ రోజు కాంగ్రెస్ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. వార్డుల వారీగా ముఖ్యలతో సమావేశం నిర్వహించి, ఎన్నికలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, పార్టీ నాయకులు గుండా బ్రహ్మం, వీరభద్రం, కైలాసపు వెంకటేశ్వర్లు, రాంబాబు, రాయపూడి శ్రీనివాసరావు, తోట వాసు, గోవింద్, కడియాల నరేష్, కొండలు, వెంకటేశ్వర్లు, బొబ్బూరి శ్రీనివాసరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళం అందజేత




నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి గాను అదే గ్రామానికి చెందిన ప్రజావేదిక డైలి పేపర్ సిఇఓ గంజికుంట్ల వెంకన్న రూ 25 వేల రూపాయలను నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. సిసి కెమెరాలు గ్రామంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అపరిచితుల కదలికలను గుర్తించడానికి దోహదపడతాయన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానోఉపయోగపడతాయన్నారు. చాలా నేరాల్లో నింధితులు దోషులుగా రుజువు కావడానికి సీసీ కెమెరాల సాక్ష్యం ఎంతగానో ఉపయోగపడిందన్నారు.. సీసీ కెమెరాల వల్ల నేరాలు జరుగకుండా నియత్రించినట్లయితే ఇంకా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి ఉపకరిస్తుంధన్నారు ప్రజల పోలీసుల మధ్య సమన్వయంతో నేరాలు సాధ్యపడుతుందని ఎస్సై తెలిపారు. సీసీ కెమెరాల సాక్ష్యం కోర్టులో చాలా ముఖ్యమని నింధితులు తప్పించుకునే అవకాశం ఉండదని చెప్పారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించినట్లు తెలియజేసారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుళ్లతో సమానమని, 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా గంజికుంట్ల వెంకన్న ను ఎస్సై సంతోష్ తో పాటు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎస్కే ఖాసీం, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ చింతనిప్పు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చిన చరిత్ర పుట్ట మధుదే

## మంథనిలో మాతాశిశు ఆస్పత్రి నిర్మాణం పేదలకు వరం

## మాతాశిశు ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్



మంథని, జూన్-27 (నేటిశుభోదయ): గ్రామీణ ప్రాంతాల్లోని పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను తీర్చిన చరిత్ర మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని సందర్శించి ఆడబిడ్డలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ప్రసవించిన ఆడబిడ్డలకు పండ్లు అందజేశారు. అలాగే వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్, నర్సలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఆడబిడ్డలు కాన్పుల కోసం వందల కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చేదని, లక్షలాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేసేవారని తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ ఎన్నికైన తర్వాత పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను చూసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి మంథనిలో మాతాశిశు ఆస్పత్రి నిర్మించి వైద్యులను నియమించారని తెలిపారు. మూడేళ్ల పాటు ఎంతో మంది పేద ఆడబిడ్డలకు ఉపయోగకరంగా మారిన వైద్యశాల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యులు లేక మళ్లీ ఆడబిడ్డలకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ ప్రతిపక్ష నేతగా పుట్ట మధూకర్ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వైద్యుల నియామకం జరిగిందని, తిరిగి మళ్లీ ఆడబిడ్డలు ఈ ఆస్పత్రిలోనే కాన్పులు చేయించుకుంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా పుట్ట మధూకర్ పేద ప్రజల గురించే ఆలోచన చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. నియోజకవర్గంలోని పేదలు మాతాశిశు ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.





# కట్ల రంగారావును సన్మానించిన మిషన్ భగీరథ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు



వైరా,**(నేటి శుభోదయ):** మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం ఐఎన్టీయుసి రాష్ట్ర అధ్యక్షులు



తలారి రాములు, ఐఎన్టీయుసి వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్సా రవి నాయకత్వంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు ని కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ట్రెజరీ ఖజ ఫీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, సహాయ కార్యదర్శి గుండ్ల నరసింహారావు, గుడిమళ్ల జ్ఞాన రత్నం, కోపురి నాగేశ్వరరావు, జిల్లా ట్రెజరీ చిత్తారి రాజబాబు, తాళ్లూరి నవీన్, అక్రమ్, గోపి, మల్లెబోయిన సైదులు, శ్రీను తదితరులు ఉన్నారు.

# గిరిజన విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో 100% విజయం సాధించాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూన్ 27, (నేటి శుభోదయ): అధికారులు సిబ్బంది అందరం కలిసి మెలసి ఐకమత్యంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పనిచేయడం వలన అనుకున్నది సాధించి ఐ టి డి ఏ కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేశామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకొని సంవత్సరం కాలం పూర్తి అయినందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పనిచేసిన సమయం లో విద్యార్థుల విద్యాభివృద్ధికి నా సొంతంగా కొన్ని నిర్ణయాలు తీసుకొని కార్యక్రమాలకు రూపొందించి అమలు చేయడం వలన సత్ ఫలితాలు పొందామని, అదే తరహాలో ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి గిరిజన సంక్షేమాని కి నా వంతు



సేవలు అందించాలని దృక్పథం తో ముఖ్యంగా గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి సారించానని, అందుకు గిరిజన విద్యను పునాది నుండి విద్యార్థులను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మంచి ఫలితాలు వచ్చాయని అలాగే పదవ తరగతి అయిన తర్వాత గిరిజన విద్యార్థులు వారు అనుకున్నది సాధించడానికి వివిధ శాఖల అధికారులతో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని దాంట్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. అధికారుల అందరి పర్యవేక్షణ వలన ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు 100% సాధించడం జరిగిందని,



గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా మ్యూజియం రూపకల్పన చేయడానికి అందరూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది సహకరించడం వలన మ్యూజియం సర్వ సుందరంగా తయారు చేయడం వలన రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఇంత గుర్తింపు రావడానికి మనమందరం ప్రణాళిక ప్రకారము పనిచేయడం వలన సాధ్యమైందని అన్నారు. అలాగే కోయ భాష నేటితరం బాల బాలికులకు తెలియజేసే విధంగా కోయ భాషలోనే వివిధ కరపత్రాలు ప్రచురించడం జరిగిందని, ప్రస్తుతం మన ఐటీడీఏకు పూర్వ వైభవం వస్తున్నదని, ప్రస్తుతం గిరిజనుల సంక్షేమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా సౌర గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం, గిరిజన మహిళల కొరకు ఇసుక ర్యాంపుల నిర్వహణ వంటి పథకాలు ఐటిడిఏ ద్వారానే అమలవుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ అనేది తప్పనిసరిగా పాఠశాలలో అమలు చేస్తున్నామని, ప్రతి గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల కు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి పాఠశాలల్లో సాంస్కృతి సాంప్రదాయాల పరంగా అదనంగా ఒక పీరియడ్ నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రకాల గ్రూప్ శిక్షణ అందించడానికి ప్రయత్నిస్తున్నామని అలాగే వ్యవసాయం, హార్టికల్చర్ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు సిబ్బంది అందరం కలిసి కట్టుగా మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మన వంతు సహాయ సహకారాలు అందించి ఐటీడీఏకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పిఓను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏటీడీవో అశోక్ కుమార్, ఏ సీఎంవో రమేష్, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, డి ఎం జి సి సమ్మయ్య, ఏడిఎంహెచ్వో చైతన్య, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జై భీం జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం, **(నేటి శుభోదయ):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా లోని బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులతో, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్ లతో, ఖమ్మం నగరం లోని డివిజన్ ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అన్ని మండలాలలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం ను ప్రతి గ్రామంలో నిర్వహించాలని ఇంకా నిర్వహించని గ్రామాలలో యుద్ద ప్రాతి పదికపై నిర్వహించాలని ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు మండల కో ఆర్డినేటర్ లు మండల అధ్యక్షులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని, అదే విధంగా మండల అద్యక్షులు గ్రామ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, ఖమ్మం నగర డివిజన్ ఇంచార్జి లు డివిజన్ అధ్యక్షులు ఎన్నిక త్వరిత గతిన నిర్వహించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్ లు, డివిజన్ ఇంచార్జి లు తదితర నాయకులు పాల్గొన్నారు.



# స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇన్సూరెన్స్

## నమోదు కార్యక్రమం ప్రారంభించిన విద్యాచందన డీఆర్డీఓ ,డీఆర్డీఏ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 27, (నేటి శుభోదయ): జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో, డి.ఆర్.డి.ఓ, డి.ఆర్.డి.ఏ ఎల్ డి ఎం ఎస్ బి ఐ వారి సమక్షంలో ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ నమోదు కార్యక్రమాన్ని ఐ డి ఓ సి కలెక్టరేట్ నందు నిర్వహించడం జరిగింది. ముందుగా డి ఆర్ డి ఓ స్వయంగా సురక్ష భీమా యోజన క్రింద తన పాలసీని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకొని కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ టేకులపల్లి మండలాల నుండి స్వయం సహాయక సంఘ సభ్యులు వివో ఏ లు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ ఎస్ హెచ్ జి గ్రూప్ లలో ఉన్న ప్రతి మహిళ, వారి కుటుంబ సభ్యులు ఈ పాలసీలు నమోదు చేసుకోవాలని సూచించారు, ఎల్ డి ఎం పాలసీలను వివరించారు.ప్రధానమైన రెండు ఇన్సురెన్స్ కార్యక్రమాలు 1) ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ (పీఎంఎస్బిఐ ) నందు సం// ప్రీమియం రూ. 20/- ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా ఇన్సురెన్స్ (పీఎంజేబీ ) నందు సం// ప్రీమియం రూ. 436/- సొమ్మును స్వయం సహాయక సంఘ సభ్యుల ఆధార్ వ్యక్తిగత బ్యాంకు పాస్ పుస్తకం ద్వారా ఇన్సురెన్స్ నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన 391 మంది స్వయం సహాయక సంఘ సభ్యులలో 79 మంది సభ్యులు ముందుగానే ఇన్సురెన్స్ లో నమోదు అయ్యి ఉన్నందున మిగిలిన 661 మందికి ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ నందు సం// ప్రీమియం రూ. 20/-, చెల్లించి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా ఇన్సురెన్స్ నందు సం// ప్రీమియం రూ. 436 /-, చెల్లించి పాలసీ నమోదు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో .ఎమ్ . విద్యాచందన డీఆర్డీఓ , డీఆర్డీఏ రామిరెడ్డి ఎల్డిఎం -ఎస్బీఐ, బి . నీలేష్ ఏ డి ఆర్ డి ఓ - సర్ఫ్ , సైదేష్ ఈడీఎం వివిధ బ్యాంకుల ప్రతినిధులు డిపిఎం లు, హెడ్ క్వార్టర్ ఏపిఎం లు, 5 మండల ఏపీఎంలు సీసీలు వివోఏలు, (గ్రామ దీపికలు), వివో ఓబి మెంబర్లు, ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.



# యాడికి సిపిఐ మండల సమితి 9వ మహా సభలను జయప్రదం చేయండి

## మహాసభల గోడపత్రికలను విడుదల చేసిన సిపిఐ నాయకులు



యాడికి జూన్ 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ స్వగృహంలో యాడికి సిపిఐ మండల సమితి 9 వ మహాసభల గోడపత్రికలను సిపిఐ సీనియర్ నాయకులు వేములపాడు మాజీ సర్పంచ్ వి.కే .ప్రదీప్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి చేతుల మీదుగా సిపిఐ నాయకులతో కలిసి శుక్రవారం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీకే ప్రదీప్ రెడ్డి, మహమ్మద్ రఫీ , ఓబిరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ యాడికి మండల నిరుపేద ప్రజల, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి, భూపోరాటం, కాలనీల నిర్మాణం, యాడికి కాలవ సాధనలో పాత్ర, యాడికి లో ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ, కళాశాల ఏర్పాటు యాడికి మండల రైతుల సాగునీరు, ప్రజలకు తాగునీరు, రోడ్ల విస్తరణ , ఇండ్ల స్థలాలు, ఇండ్లు, చేనేత, రజక వృత్తులు, వ్యవసాయ కూలీల హక్కుల సమస్యలతో పాటు అనేక సమస్యలను ధర్నాలు, ఉద్యమాలు, ఆందోళనల రూపంలో అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకపోవడం నిరంతరం జరుగుతూనే వున్నాయి. భారత కమ్యూనిస్టు పార్టీ యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు వెంగమ నాయుడు కాలనీ లో జరిగే సిపిఐ మండల సమితి 9వ మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, సిపిఐ చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ నాయకులు గరిడీ శివన్న, జూటూరి ఇస్మాయిల్ ఆంజనేయులు, వెంకటస్వామి, పెద్ద కుల్లాయి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కిట్ట ,రామాంజనేయరెడ్డి, చైతన్య కృష్ణ ,మహేష్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు...

# విజిట్ చేసిన ఐపీఎస్

## రికవరి శాతాన్ని పెంచాలి సుధీర్ బాబు ఐపిఎస్



ఇబ్రహీంపట్నం జూన్ 27 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం పరిధిలోని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదిభట్ల పోలీస్ స్టేషన్ను సందర్శించడం జరిగింది. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. దొంగతనం కేసులో రికవరీ శాతాన్ని పెంచాలని, మాదక ద్రవ్యాల కేసులో సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని, ఎన్ బి డబ్ల్యు కేసులు అన్ని త్వరగతిన పూర్తి చేయాలని, పాత కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను సూచించారు. అనంతరం మంచాల మండలంలో బోడకొండ తండాలోని బోడకొండ జలపాతాన్ని సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.



# మహిళల ఎదుగుదలకు స్త్రీ టీ క్యాంటీన్లు ఏర్పాటు అభినందనీయం

## సిపిఐ నేత భాగం హేమంతరావు




వైరా,**(నేటి శుభోదయ):** మహిళల ఎదుగుదలకు స్త్రీ టీ క్యాంటీన్లు ఏర్పాటు అభినందనీయం ఎంతో ఉపయోగపడుతుంది అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ ముందు ఇటీవల ఏర్పాటు చేసిన స్త్రీ టీ క్యాటీన్ ను సిపిఐ బృందం సభ్యులు సందర్శించి అక్కడ టీ తాగారు. అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ మహిళలు వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా ప్రోత్సహించేందుకు స్త్రీ టీ క్యాంటీన్ ఏర్పాటు ఎంతో గొప్ప విషయం అని టీ కూడా చాలా రుచికరంగా ఉన్నాయని ఇలా ప్రోత్సాహం అందించడం వల్ల వారి అభివృద్ధికి అండగా నిలబడినట్లు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జమ్ముల జితేందర్ రెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## స్టాటిస్టిక్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



ఖమ్మం,(నేటి శుభోదయ): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం లో డిగ్రీ విద్యార్థినులకు స్టాటిస్టిక్స్ బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్ గా పనిచేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా కె శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటన లో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 30 వ తేది సా. 4 గం ల లోగా కోదాడ క్రాస్ రోడ్ సమీపంలో గల ఎస్ బి సి ఇ విద్యాసంస్థల క్యాంపస్ లో ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డా శర్మ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్, డిమో ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు డా. ఎం సునీత వైస్ ప్రిన్సిపల్ ను ఫోన్ నెం. 95154 35518 లో సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

## ప్రజా సంఘాల నాయకుల డిమాండ్...



మంథని, జూన్-27 (నేటిశుభోదయ):: మంథనిలోని ప్రజలకు అందుబాటులో లేని చీకటిలో ఉన్న గ్రంథాలయాన్ని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం,డివైఎఫ్ఐ సంఘాలు సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మంథనిలో ఉన్న గ్రంథాలయం మూల గట్టున శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నదని మంచినీటి సమస్య , మూత్రశాలలు, మరుగుదొడ్లు, లేక పాఠకులకు తీవ్రంగా ఇబ్బందులను ఎదురుకుంటున్నారని అన్నారు.ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు చదువుకోవడానికి పాఠ్య పుస్తకాలు గానీ మెటీరియల్ గాని గ్రంథాలయంలో లేకపోవడం శోచనీయమని అన్నారు.శాశ్వత అసిస్టెంట్ లైబ్రరీ యన్ లేకపోవడంతో ఇంచార్జ్ నీ నియమించడంతో వారానికి రెండు రోజులు వచ్చి వెళుతుండడంతో.... పర్యవేక్షణ లోపిస్తుంది అన్నారు. కార్యాలయం లోపల పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన పాములు ,విషపురుగులు, క్రిమి కీటకాలు ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు.మంథనీని విజ్ఞాన కేంద్రాలుగా మార్చాలంటే మొదట ప్రజలకు జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాల ముఖచిత్రాన్ని మార్చాలని డిమాండ్ చేశారు.గ్రంథాలయాల చైర్మన్ లను నియమిస్తారు కానీ ఖాళీ పోస్టులు మాత్రం భర్తీ చేయరా అని ప్రశ్నించారు.



నిరుపేద విద్యార్థులు పోటీ పరీక్షల కొరకు మెటీరియల్ కొనుక్కునే ఆర్థిక స్తోమత లేదని గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందుబాటులో ఉంచాలని కోరారు. మంథని మునిసిపాలిటీగా విస్తరించడం వల్ల ఇక్కడ గ్రంథాలయం కొనసాగించడం ఏ కోశానా అనువుకాదని అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడున్న గ్రంథాలయాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ లోకి మార్చాలని కోరారు. కాలేజీకి గ్రౌండ్ కు వచ్చేటువంటి వాకర్స్,సీనియర్ సిటిజనుకు, విద్యార్థులు,నిరుద్యోగులు, యువకులు, ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజానికనికి ఇక్కడ గ్రంథాలయం ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటదని అన్నారు. ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టును భర్తీ చేసి చీకటి మయంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని కాలేజీ గ్రౌండ్ లోకి మార్చి వెలుగులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ , వ్యకాస జిల్లా నాయకులు బావు రవి, విరుగురాల ప్రసాద్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ బండ మాధురిని సన్మానించిన న్యాయవాదులు

### మంథని బార్ అసోసియేషన్ కమిటీ



మంథని, జూన్-27 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియమించబడిన న్యాయవాది బండ మాధురి ని మంథని కోర్ట్ కాంప్లెక్స్ లో మంథని న్యాయ వాదులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రగోత్తం రెడ్డి , సింగరేణి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి , మంథని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ , ట్రెజరర్, వైశ్య సంఘా న్యాయ సలహాదారు రాజేందర్, ప్రభుత్వ న్యాయవాది ఆంజనేయులు , సీనియర్ న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, లైబ్రరీ సెక్రటరీ మరియు అంబేద్కర్ సంఘ నాయకుడు ఆర్ల నాగరాజు, న్యాయవాది భాగ్య , మచ్చుపెటకు చెందిన న్యాయవాది సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి బాబు, సహేందర్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలియచేసినారు.

## మదర్ తెరిసా డిగ్రీ కళాశాల విద్యార్థుల మార్కుల ప్రభంజనం.....

### కాకతీయ విశ్వ విద్యాలయం ప్రకటించిన ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో. స్థానిక భద్రాచలం మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అత్యంత ఉన్నతమైన ప్రతిభా కనపరిచి ఉత్తమ మార్కులు సాధించారు......




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 27, (నేటి శుభోదయ), ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్, డైరెక్టర్ వెంకటరమణ, ప్రిన్సిపాల్ నాగేశ్వరావు , అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఏజెన్సీ విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తూ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ. అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉత్తమమైన ఫలితాలు సాధించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా మారి ఉన్నత స్థానాలను అధిరోహించారని పేర్కొన్నారు.

## కొనకల్ల ఉషారాణిని పరామర్శించిన నున్నా నాగేశ్వరరావు



వైరా,(నేటి శుభోదయ): ఇందిరమ్మ గ్రామ కమిటీలు తమ ఇష్టానుసారం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తూ అర్హురాలైన తనకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించలేదని శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామానికి చెందిన మహిళ కొనకల్ల ఉషారాణిని(35) సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. ఎక్స్పైరీ అయిపోయిన టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నం చేసిన కొనకల్ల ఉషారాణికి వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత మహిళను పరామర్శించారు. పోరాడి సాధించుకుందామని, అధైర్య పడవద్దని ఆత్మస్థైర్యం కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వీరితోపాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి తదితరులు పరామర్శించారు.

## వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




చింతూరు,(నేటి శుభోదయ): ఈ సంవత్సరం వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో సిబ్బందితో ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో వరద సహాయక కార్యక్రమాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, దినేష్ కుమార్, చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భారత్, కట్టా సింహాచలం, ఎఎస్పి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి నాగ వెంకట సతీష్, డిఎఫ్ఓ భవిత, ఏపీవో జనరల్ పి. జగన్నాథం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరద ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే మండలాల వారీగా అధికారులను, సిబ్బందిని నియమించడం ఆయన అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడ ముందుగానే తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. వరద బాధితులకు ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు, పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం




జరుగుతుందని అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని ఐటీడీఏ, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలంలో వరదలకు సంబంధించిన హెచ్చరికలు వచ్చిన వెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది, ఎన్ని గ్రామాలు ముంపునకు గురైంది, ఎంతమంది బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించింది, ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు పంపిణీ చేసింది, ఎన్ని పశువులను వరద ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించింది, ఎన్ని కంట్రీ బోట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లాంచీలు ఏర్పాటు చేసింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లైఫ్ జాకెట్లు ఉపయోగించింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది, ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధముగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు చింతూరు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ జిల్లా కలెక్టర్ వారికి వివరించడం జరిగింది. ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు, వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీవోలను కూడా ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన అన్నారు. ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ద్వారా వరద సహాయక కార్యక్రమాలపై ఒక భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కిందిస్థాయి వారికి తెలియజేసే విధంగా వరదలకు సంబంధించిన వివరాలు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన అన్నారు. ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు, మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకు పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు అందుబాటులో ఉండాలని అన్నారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు కోఆర్డినేషన్తో వరదల సమయంలో పనిచేయాలని ఆయన అన్నారు. 24×7 పనిచేయాలని అన్నారు. ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడి దేగలయ్య, డి ఎల్ పి ఓ నరసింగరావు, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, ఏ ఎం ఓ విజయ భాస్కర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే




హైదరాబాద్,(నేటి శుభోదయ): బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో,మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు,విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఇందుకోసం బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ పాలకులు, నాయకత్వంతో మరింత వత్తిడి పెంచుతూనే ఉంటుందన్నారు.ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,




సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, ఉపేంద్రాచారి,కోఠి కిశోర్ గౌడ్ లతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. మున్నూరుకాపు, యాదవ, ముస్లిం, లంబాడీ కుర్మ,చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం బాధాకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో బీసీలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, శాసనమండలి ఛైర్మన్ గా స్వామిగౌడ్, మంత్రులుగా ఈటల రాజేందర్,గంగుల కమలాకర్,జోగు రామన్న,తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పద్మారావు గౌడ్,తనతో పాటు కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్ లను రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మి తదితరులకు పదవులిచ్చారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ సుపరిపాలనకు పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, కులగణన సందర్భంగా కూడా బీసీల జనాభాను తక్కువ చేసి చూపారని గుర్తు చేశారు.తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం మరింత ఐక్యతతో పోరాడుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ సాధనకు ప్రధాని నరేంద్రమోడీ వద్దకు వెంటనే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేలా చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కోసం యుపీఏ పక్షాలతో కూడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీవ్రతరం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు.పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ

### ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం,(నేటి శుభోదయ): పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో



లేఖ అందించాలని అన్నారు. ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.

### విపత్తు నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు

విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టెందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్ళకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్ళతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జ్యోతి

ఖమ్మం,(**నేటి శుభోదయ**): జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి నిరుద్యోగ యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం (4) రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగు తుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, ట్రావెలింగ్ అలవెన్సు, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వరకు వయస్సు ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని, ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణా కార్యక్రమం ఇవ్వనున్నట్లు, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లను జత చేసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని, నిరుద్యోగ ఎంబీసీ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు , భక్తులు




పెద్దవడుగూరు జూన్ 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్లో గల శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి గుడిలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఐదు శుక్రవారాలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ పూజారి వెంకటనారాయణ తెలియజేశారు.. పురోహితుడు బాబు స్వామి ఆధ్వర్యంలో మొత్తం ఐదు శుక్రవారాలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జూలై 24వ తేదీ అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండవ వారం కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని, పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన మహిళలకు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగిందని తెలిపారు.




## షాద్ నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థినికి "గోల్డ్ మెడల్"



**షాద్ నగర్ ప్రతినిధి (నేటి శుభోదయ): పాలమూరు యూని వర్సిటీ ప్రకటించిన గోల్డ్ మెడల్స్-లలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థిని ముదుంబాయి హర్షిత గోల్డ్ మెడల్ సాధించడం విశేషం అని కళాశాల ప్రిన్సిపల్ భవాని శంకర్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి హర్షిత మరియు వారి కుటుంబ సభ్యులకు కళాశాల యాజమాన్య, ప్రిన్సిపల్, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.**

## గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం పకడ్బందీగా అమలు

### జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి




పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్-27 (నేటి శుభోదయ): జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల కొన్నింటిని తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10 వెలు జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నది అని అన్నారు. శుక్రవారం కమిటీలో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి, మార్పులకు అనుమతించడం జరిగింది అని అన్నారు. ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. స్రవంతి, గైనకాలజిస్ట్, డా. శ్రీదేవి, గైనకాలజిస్ట్, శ కె. రాజగోపాల్ రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, స్నేహ శ్రీపతి జిల్లా సమైక్య అధ్యక్షురాలు పాల్గోన్నారు.

## మత్తుతో చేసుకోవద్దు జీవితాలు చిత్తు

### మైలార్ దేవ్ పల్లి సీఐ నరేందర్

రాజేంద్రనగర్:(**నేటి శుభోదయ**): మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు చిత్తు అవుతాయని మైలార్ దేవ్ పల్లిసీఐ నరేందర్ అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ మండల తెలంగాణ రికగ్నైజేషన్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రెస్మా) ఆధ్వర్యంలో మధుబన్ కాలనీ కాకతీయ పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగిస్తే జరిగే నష్టాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ నరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రజలు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. మత్తు మానవత్వాన్ని మింగేస్తుందన్నారు. సమాజంలో మత్తు వ్యసనం రోజురోజుకు పెరుగుతోందని, మత్తు వ్యక్తిని శారీరకంగా, మానసికంగా కుంగదీయడంతో పాటు ఆర్థికంగా నష్టపరుస్తుందని అన్నారు. మానవ జీవితానికి డ్రగ్స్ అత్యంత ప్రమాదకరమని, కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని హెచ్చరించారు.వ్యవసనాలకు బానిస కావొద్దని సూచించారు. రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ..మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా ఉంటేనే తమ భవిష్యత్తు బాగుంటుందని, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం మధుబన్ కాలనీ చౌరస్తాలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్య కుమార్, విశ్వనాథ్ రెడ్డి, ట్రెస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి భీమ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి మల్లెల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి బాబురావు, ఎస్. హెచ్ కాన్సెప్ట్ స్కూల్, నారాయణ హై స్కూల్, కాకతీయ హై స్కూల్, భవిష్య హై స్కూల్, విజేత స్కూల్, రాఘవేంద్ర హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆసుపత్రికి వచ్చిన మంచి పేరు నిలబెట్టుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆసుపత్రి పని తీరు మరింత ఇంప్రూవ్ కావాలి

### సాధారణ ప్రసవాలు వైద్యులు ప్రోత్సహించాలి

### ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి

### జిల్లా ఆస్పత్రి పనితీరుపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, జూన్ -27, (నేటి శుభోదయ) : పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి ప్రజలలో మంచి పేరు వచ్చిందని, దానిని నిలబెట్టుకునేలా మన పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి ప్రజా ప్రతినిధులు, ప్రజలలో మంచి పేరు వచ్చిందని, ఆసుపత్రిలో బాగా చూస్తున్నారు, మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలలో నమ్మకం కల్గుతుందని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేలా మనం పని చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సి-సెక్షన్ ఆపరేషన్ లు అధికంగా జరుగుతున్నాయని, మొదటి కాన్పు కేసులు ఆరోగ్యం సహకరిస్తే సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రులలో లో ప్రసవాల సంఖ్య కూడా తగ్గుతుందని, మన దగ్గరే అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గైనిక్ ఓపి రెగ్యులర్ గా ఎంత వస్తుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. టిఫ్ఫా స్కానింగ్ సౌకర్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, అవసరమైన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ లో డబ్బులు ఖర్చు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో గైనిక్ శాఖ కు యంత్రాంగం తరపున సంపూర్ణ మద్దతు అందిస్తామని అన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, ఒత్తిడులకు తలవంచి అనవసరపు ఆపరేషన్ చేయవద్దని, గర్భిణి స్త్రీలను మొదటి నుంచి సాధారణ ప్రసవాల వైపు ప్రోత్సహించాలని, అవసరమైన వ్యాయామాలను చేయించాలని అన్నారు. ఆర్థోపెడిక్ విభాగం లో జరిగే శస్త్ర చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్నామని, మంచి అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. కంటి శస్త్ర చికిత్స ప్రత్యేక విభాగం కూడా ఆసుపత్రిలో ఉందని, ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. కంటి వైద్య విభాగంలో అవసరమైన వారికి అద్దాలను సైతం అందించాలని అన్నారు. చిన్న పిల్లల వైద్య విభాగంలో అందుతున్న వైద్య సేవల గురించి చర్చించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. డయాగ్నొస్టిక్ హబ్ వద్ద శాంపిల్ తీసుకున్న తర్వాత 45 నిమిషాల నుంచి గంట లోపు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే వైద్య బృందం పిల్లల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఆసుపత్రిలో ఏదైనా విభాగంలో వైద్యుల అవసరం ఉంటే, ప్రభుత్వం నుంచి సాంక్షన్ లేకపోయినప్పటికీ నియమించాలని కలెక్టరేట్ నుంచి వేతనం చెల్లిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా కూడా నిర్లక్ష్యం ఉండకూడదని, జవాబుదారీతనంతో మనం పని చేయాలని, ఔట్ పేషెంట్ సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఔట్ పేషెంట్ సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో వెయిటింగ్ ఏరియా లో అవసరమైన కూర్చీలు, ఇతర వసతులు కల్పించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో 24 గంటల పాటు పేషెంట్ కేర్ సరిగ్గా ఉండేలా చూడాలని, మనం ఉన్నా లేకపోయినా ఆసుపత్రి పని తీరు మారకుండా జరిగే మంచి మార్పులను వ్యవస్థీకరణ చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో ప్రజల నుంచి సలహాలు, సూచనలు అందించేందుకు ఒక బాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్ 48 గంటల్లో క్లియర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో బడిబాట భేష్ : వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి



ఖమ్మం,(**నేటి శుభోదయ**): బడిబాట కార్యక్రమం జిల్లాలో సంతృప్తికరంగా నిర్వహిస్తున్నారని విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంచాలకులు కే. సత్యనారాయణ రెడ్డి అభినందించారు. ఖమ్మం లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బడిబాట ఓపెన్ స్కూల్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఒకటవ తరగతి లో విద్యార్థుల ప్రవేశాలు 33 శాతం పెరిగాయని జిల్లా సీఎంవో యలగందుల రాజశేఖర్ వివరించారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఎలాగైనా విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో తగిన ప్రణాళికతో పనిచేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ఈ ఏడాది విద్యార్థుల నమోదు గత ఏడాదితో పోలిస్తే నిలబెట్టుకోగలిగామని సీఎంఓ వివరించారు. విద్యార్థులు లేక మూతపడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టామని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ నేతృత్వంలో ఈ ఏడాది 14 స్కూల్స్ తిరిగి ప్రారంభించామని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో కొత్తగా ఒక పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ 15 పాఠశాలలకు వెంటనే మధ్యాహ్నం భోజనం అమలయ్యే విధంగా ఏజెన్సీలను నియమించామని, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, వర్క్ బుక్స్, లైబ్రరీ బుక్స్, యూనిఫామ్ వంటివి అందజేశామని సీఎంఓ రాజశేఖర్ వివరించారు. జిల్లాకు సరఫరా అయిన అన్ని రకాల పుస్తకాలను 100 శాతం పాఠశాలలకు సకాలంలో అందించామని ఆయన అర్జెడి కి వివరించారు. మండలాల వారిగా విద్యార్థులు నమోదును ఆర్జెడి సమీక్షించారు. పాఠశాల వారీగా గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం విద్యార్థుల నమోదు తగ్గిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని, బడిబాట పూర్తయ్యేలో లోగా ఈ ఏడాది ఖచ్చితంగా విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా చూడాలని ఆర్జెడి కే. సత్యనారాయణ రెడ్డి ఆదేశించారు. దివ్యాంగుల సర్వే, వారి నమోదు, భవిత కేంద్రాల పనితీరుపై ఆర్ జె డి ఆరా తీశారు. దివ్యాంగులకు ఎట్టి ఇబ్బంది లేకుండా భవిత కేంద్రాల ద్వారా తగిన విద్యను అందించాలని కోరారు. దివ్యాంగులకు తగిన అత్యధిక పరికరాలు అందించడంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని సీఎం రాజశేఖర్ వివరించగా ఆర్జెడి అభినందించారు. అనంతరం ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు జరుగుతున్న తీరుపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పాపారావు సెంటర్లవారీగా విద్యార్థులు నమోదు, గ తేడాది వార్షిక పరీక్షా ఫలితాల వివరాలను తెలిపారు. బడి ఈడు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలో నమోదై విద్యను అభ్యసించాలని 10, ఇంటర్ తర్వాత లేదా మధ్యలో ఏ కారణం చేత అయినా పాఠశాలలో కొనసాగలేని వారిని గుర్తించి ప్రత్యామ్నాయంగా వారికి ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అందించాలని ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి ఆదేశించారు. బయోసైన్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ పెసర ప్రభాకర్ రెడ్డి జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణ వివరాలు తెలిపారు. సమీక్ష అనంతరం ఆర్జెడి జిల్లాలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలను ప్రశంసించారు.

## కోట్ల విలువైన భూమి కబ్జా పై అధికారుల మౌనమెందుకు

### ఆక్రమణ నుంచి స్వాధీనం చేసుకుంటేనే వేలం పాట

### ఎన్వోసీ లేకుండా పంచాయతీ వారు అనుమతులు ఎలా ఇచ్చారు...?

### అధికారుల తీరు పై మండిపడ్డ రైతులు

### మూడో సారి వాయిదా పడ్డ దేవాలయం భూముల కౌలు వేలం



నేలకొండపల్లి,(**నేటి శుభోదయ**): కోట్ల విలువైన దేవాలయం భూములు కబ్జా కు గురవుతున్నా..అధికారులు మౌనమెందుకు వహిస్తున్నారని రైతులు మండిపడ్డారు....ఆక్రమణ కు గురైన భూములను స్వాధీనం చేసే వరకు వేలం పాట నిర్వహించటానికి వీలు లేదని... రైతులు అధికారులు నిలదీశారు..అరుపులు, కేకల మద్య వేలం పాటను మూడో సారి అడ్డుకున్నారు...

**నేలకొండపల్లి లోని శ్రీ వేణుగోపాలస్వామి**

దేవాలయం కు చెందిన 13.20 ఎకరాల భూములకు సంబంధించి -శుక్రవారం దేవాలయం ఆవరణలో వేలం పాట నిర్వహించారు. కానీ స్థానిక రైతులు వేలం పాట ను నిర్వహించనీయలేదు. కోట్ల విలువైన భూములను కొంత మంది పెద్దలు ఆక్రమించుకున్నారని..ఆక్రమణ భూమి స్వాధీనం చేసే వరకు వేలం పాట జరపొద్దని అడ్డుకున్నారు. కోట్ల విలువైన భూమి కబ్జా కు గురైనప్పటికీ రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కవేయటం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని రైతులు నిలదీశారు. కాగా పంచాయతీ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు ఎన్వోసీ లేకుండా అనుమతులు ఇస్తున్నారని సంబంధిత అధికారులు చెప్పటం తో స్థానిక రైతులుపంచాయతీ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలు గా దేవాలయం భూములు హద్దులు తెల్చాలని...రైతులు రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేస్తున్నటీకీ పట్టించుకోకపోవటంతో రైతులు వారి తీరు పై మండిపడ్డారు. అరుపులు, కేకల మధ్య వేలం పాట జరపటానికి వీలు లేదని...హద్దులు నిర్ణయించిన తరువాతనే వేలం పాట నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీంతో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవి మాట్లాడారు..పది రోజులలో సర్వే చేసి రిపోర్టు ఇస్తామని చెప్పారు. అయినప్పటికీ రిపోర్టు వచ్చి...ఆక్రమణ నుంచి భూమి ని స్వాధీనం చేసుకున్న తరువాతనే వేలం పాట చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో వేలం పాట మూడో సారి కూడ వాయిదా పడింది.. దేవాలయం భూమి ని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకునేందుకు క్షేత్ర స్థాయి లో . అవసరమైతే... న్యాయ పోరాటం చేసేందుకు రైతులు సిద్ధంగా ఉండాలని రైతులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జమలాపురం దేవస్థానం " నిర్వహించనీయలేదు. కోట విలువైనరైతులు తిర్మానించారు. ఈ కార్యక్రమంలొ జమలాపురం దేవస్థానం ఈవో కె.జగన్మోహాన్రావు, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్, మురళీ, రైతు ప్రతినిధులు వంగవీటి నాగేశ్వరరావు, కొండలు, పసుమర్తి శ్రీనివాస్, జెర్రిపోతుల అంజిని, కృష్ణారావు, దాసరి రామారావు, కాసాని లింగయ్య, కడియాల నరేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు అవగాహనా తరగతులు

**ఖమ్మం లీగల్,(నేటి శుభోదయ): ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐఏఎల్) ఆధ్వర్యంలో న్యాయవాదులకు అవగాహన తరగతలను మధిర పట్టణంలో ఉన్న రిక్రియోషన్ క్లబ్ లో శనివారం 5 జులై 2025 న ఉదయం 10. 30 గంటలకు అవగాహనా తరగతులు నిర్వహించనున్నట్లు, ఈ అవగాహనా తరగతులు ఆర్ట్ అఫ్ క్రాస్ ఎగ్జామ్మినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ పైన, ప్రొఫెషనల్ ఏథిక్స్ మరియు కొత్త క్రిమినల్ మేజర్ యాక్ట్ పైనా తరగతులు నిర్వహిస్తామని, ఈ తరగతులను బోధించటానికి తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్ర కుమార్ పాల్గొంటారని ఐఏఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.**

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలంలోని లింగం దాన గ్రామంలో నూతనంగా నిర్మించ తలచిన పోచమ్మ గుడి నిర్మాణానికి లింగందాన గ్రామస్థుల కోరిక మేరకు పోచమ్మ ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయల విరాళాన్ని లింగందాన గ్రామస్తులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి గూడ మాజీ ఎంపిటిసి రాంచందర్, లింగందన గ్రామస్థులు క్రిష్ణయ్య, రామస్వామి,జంగయ్య ఇస్తారి, బాలయ్య, మల్లేష్, నాగరాజు,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు..

# టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శిగా జమ్మి జైపాల్






తిరుమలాయపాలెం,(నేటి శుభోదయ): హైదరాబాద్ నాంపల్లి టిఎన్జీఓ భవన్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన టీఎన్జీవోస్ సీనియర్ నాయకులు జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ లను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొని కార్యదర్శి పదవుల్లో నియమించారు. గతంలో వీరు ఖమ్మం జిల్లా కార్యవర్గం లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఈ పదవుల్లో మూడేళ్లపాటు కొనసాగుతారు. రాష్ట్ర కార్యవర్గం లో కీలక పదవులు ఇచ్చి ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చినందు కు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్, ముజీబ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం ఎన్నిక కాబడిన ఇరువురు పూర్తి స్థాయి లో ఉద్యోగుల కు అందుబాటు లో ఉంటారని తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన మరియు ఉద్యోగుల పిఆర్సి కి సంబంధించి అనేక విషయాలు ఈ కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవో నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, యర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలువురి శుభాకాంక్షలు

టి ఎన్ జి ఓస్ యూనియన్ కేంద్ర సంఘంలో కార్యదర్శి పదవి పొందిన జయపాల్ విజయకుమార్ ను పలువురు ప్రముఖులు అభినందించింది శుభాకాంక్షలు తెలియజేసారు. మాజీ ఎం పి పి కొప్పుల అశోక్, బందెల నాగార్జున, భాస్కర్ యాదవ్, సొసైటీ మాజీ అధ్యక్షులు పూసులూరి పుల్లయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు,పప్పుల సుధాకర్ ఎలువారిగూడెం మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి, మందడి ఇజ్రాయిల్, ఉండేటి ప్రకాష్, పూజ వెంకటరత్నం, దోమల రమేష్, కొప్పుల దిలీప్, కొప్పుల రాజేష్ తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

# గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నసీర్

### అంగన్వాడీల మరింత బలోపేతం

### చిన్నారులు బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి

### ఇండక్షన్ స్టవ్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్



(నేటి సుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ ప్రకాశం): అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక పొత్తూరువారితోట 3వ లైన్ గవర్నమెంట్ ఉర్దూ అంగన్వాడీ స్కూల్ (బావుడి స్కూల్ )లో ఇండక్షన్ స్టవ్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అంగన్వాడీలను సీఎం చంద్రబాబు నాయుడు పటిష్టంగా మారుస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టిక ఆహారంతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో అంగన్వాడీ కేంద్రాలలో మరికొన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వీటి ద్వారా ప్రజలకు మరింత సేవలందేలా చూస్తామని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల అవసరమని తెలిపారు. ఈ క్రమంలో తొమ్మిది సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందిస్తూ వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని క్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పరంగా సరుకులు సక్రమంగా అందుతున్నాయా ? లేదా ? అని అంగన్ వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై అంగన్వాడి కార్యకర్తలు అన్ని సౌకర్యాలు బాగున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, పోతురాజు సమత,మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ కొనకల సత్యం, డివిజన్ అధ్యక్షులు కుద్దూస్, చిలకా వెంకట్, కోట పిచ్చిరెడ్డి, ఫారుక్, వంగర ఏడుకొండలు, పద్మావతి, విజయ్, భాషి తదితరులు పాల్గొన్నారు.




# ఆయేషామీరా హత్యకేసులో ఏపీ హైకోర్టు విచారణ

(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం) సీబీఐ తుది నివేదిక ఎందుకు ఇవ్వడం లేదు కేసును మూసివేయాలని చూస్తున్నారు-ఆయేషాతల్లిదండ్రులు ఆర్థికంగా, మానసికంగా క్షోభ అనుభవిస్తున్నాం సీబీఐ అమ్ముడుపోయిందన్న అనుమానం కలుగుతోంది ఆయేషా మీరా తల్లిదండ్రులు ఆయేషా మీరా హత్యతో నాకు సంబంధంలేదు-సత్యంబాబు విచారణ పేరుతో సీబీఐ అధికారులు వేధిస్తున్నారు ఆయేషా కుటుంబానికి న్యాయం జరగాలి-సత్యంబాబు

# ఐ.టి.ఐ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు



గుడివాడ, జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఎస్. ఐ. పి. నాగరాజు కోరారు. శుక్రవారం ఐ. టి. ఐ. కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడారు.మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలియజేచినారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించి విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యంతో బాధపడటమే కాకుండా మత్తు పదార్థాలు సేవించిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని, విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిస్తే పోలీస్లకు తెలియచేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్ ఈజీ మనీ కి అలవాటు పడి యాప్ లు గాని, లింకులు గాని క్లిక్ చేయరాదని, సైబర్ సెక్యూరిటీ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930 కాల్ చేయాలని అలాగే 112 కాల్ చేయాలని అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎ. ఎస్. ఐ. రత్న రాజు గారు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ , కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణ విద్యుత్ డైరెక్టర్ గా వంగూరి మోహన్ రావు

### వల్లభి విద్యుత్ మేధావికి అరుదైన గౌరవం అంచలంచెలుగా ఎదిగి అత్యున్నత స్థాయిలో విజయ ప్రస్థానం యాదగిరిగుట్ట ఆలయ బంగారు తాపడంలో , వల్లభి రామాలయ నిర్మాణం లో కీలక పాత్ర స్ఫూర్తినిస్తున్న వంగూరి మోహన్ రావు సక్సెస్ స్టోరీ



ఖమ్మం,(నేటి శుభోదయ): ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యుత్ డైరెక్టర్ గా వల్లభి గ్రామానికి చెందిన వంగూరి మోహన్ రావు బాధ్యతలు నిర్వహిస్తూ అందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతం ఎన్ పి డి సి ఎల్ లో విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి ఆపరేషన్స్ విభాగానికి రాష్ట్ర ప్రభుత్వం మోహన్ రావును డైరెక్టర్ గా నియమించి విద్యుత్ మేధావికి అరుదైన గౌరవం అందించారు. తాను పనిచేసిన అన్ని హోదాల్లోనూ తనదైన ముద్రతో అందరినీ కలుపుకొని పోతూ సమిష్టి కృషితో విద్యుత్ శాఖ గౌరవాన్ని ఇనుమడింప చేశారు. వంగూరి మోహన్ రావు అంకితభావంతో నిర్వహించిన విధి నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఎన్ పి డి సి ఎల్ డైరెక్టర్ గా ప్రత్యేక హోదాను కల్పించారు. అంచలంచెలుగా విద్యుత్ శాఖలో ఎదిగిన మోహన్ రావు వల్లభి గ్రామ ప్రతిష్టను పతాక స్థాయిలో నిలిపారు. వల్లభి గ్రామానికి చెందిన వంగూరి మైసయ్య, పున్నమ్మ ల కుమారుడైన మోహన్ రావు పాఠశాల విద్య నుంచి ఇంటర్ విద్య వరకు తమ తండ్రి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన మధిరలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. బీటెక్ విద్యను ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పూర్తిచేసిన అనంతరం 1989లో విద్యుత్ శాఖలో ఏఈ గా ఉద్యోగం సాధించారు. ఆ తరువాత డిఈ గా, అనంతరం వరంగల్, కరీంనగర్లలో ఎస్ఈ గా బాధ్యతలు నిర్వహించారు. ఏ ప్రాంతంలో పనిచేసినా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ముఖ్యంగా రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడంలో నిరంతరం గా ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యాన్ని అందించడంలో అహర్నిశలు కృషి చేశారు. మోహన్ రావు నిర్వహించిన కృషికి గాను పలు పురస్కారాలు అందుకున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బంగారు తాపడం చేయించడంలో ప్రధాన భూమిక వహించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న వల్లభి రామాలయ నూతన ఆలయాన్ని నిర్మించడంలో మోహన్ రావు కీలకపాత్ర వహించారు.తన అమ్మానాన్నలు మైసయ్య, పున్నమ్మ ల సంపూర్ణ ప్రోత్సాహం , సోదరుల అండదండలు ,తన సతీమణి జనగాం జిల్లా సంక్షేమ అధికారి పరిమళ ఫ్లోరెన్స్ ల సంపూర్ణ సహకారం మోహన్ రావుకు వెన్నుదన్నుగా నిలిచారు. పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి, యువతలో నైపుణ్యాలు పెంచి ఉద్యోగ అవకాశాలు సాధించడానికి తాను సహకారం అందిస్తానని మోహన్ రావు తెలిపారు. ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వంగూరి మోహన్ రావుకు ఉన్నత అధికారులతో పాటు రిటైర్డ్ వసతి గృహ సంక్షేమ అధికారి వంగూరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర సీనియర్ పాత్రికేయులు వంగూరి గోపాలరావు, హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఎస్ఐ చేకూరి లక్ష్మీనారాయణ, పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగి వంగూరి పాపారావు, ప్రముఖ సినీ దర్శకులు సూరపల్లి వెంకటరమణ , ప్రముఖ న్యాయవాది, వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బిచ్చాల బిక్షం తదితరులు అభినందనలు తెలిపారు .

# గోదావరి వరదలు ఎదుర్కొనేందుకు..

### వివిధ శాఖల అధికారులతో సమావేశం... దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్...




వి.ఆర్.పురం,జూన్27(నేటిశుభోదయప్రతినిధి): ఈసంవత్సరం వరదలను ఎదుర్కొనేందుకు అధికారులతో సిబ్బందితో! ఎక్కడికక్కడ వరదసహాయక కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా!కలెక్టర్ దినేష్ కుమార్(ఐ.ఏ.ఎస్) పేర్కొన్నారు.శుక్రవారంచింతూరు ఐ.టి.డి.ఏ,సమావేశహాలులో వివిధ



శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితోవరద సహాయక కార్యక్రమాలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్,చింతూరు, రంపచోడవరం ఐ.టి.డి.ఏ,ప్రాజెక్ట్ అధికారిలు అపూర్వ భరత్,కట్టా సింహాచలం,ఏ.ఎస్పీ,మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల,చిరంజీవి, నాగ వెంకటసతీష్,డి.ఎఫ్.ఓ! భవిత,ఏ.పీ.వో, జనరల్పి.జగన్నాథం,తదితరఅధికారులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, మాట్లాడుతూ ఈసంవత్సరంవరదఎప్పుడు వచ్చినా! ఎదుర్కొనేందుకు మండలాలవారీగా అధికారులను, సిబ్బందిని నియమించడం జరిగిందనిఆయనఅన్నారు.వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఎక్కడికక్కడముందుగానేతరలించడం జరుగుతుందని ఆయనచెప్పారు. వరద బాధితులకు ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలుఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయనవివరించారు.వరదలు వచ్చిన వెంటనే ముందుగానే వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు లాంచీలు,పడవలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఆయిల్ కూడా ముందుగానే సంబంధిత మండలాలకు తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని ఐ.టి.డి.ఏ, మండలస్థాయి,గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా వరదలకు సంబంధించిన సమావేశం ముందుగా మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయనఅన్నారు. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాచలంలో వరదలకుసంబంధించిన హెచ్చరికలు వచ్చినవెంటనే ముంపు బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన అన్నారు. గతసంవత్సరం ఎన్ని పునరావాస కేంద్రాలుఏర్పాటు చేసింది,ఎన్ని గ్రామాలుముంపునకు గురైంది,ఎంతమంది బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించింది,ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు పంపిణీ చేసింది,ఎన్ని పశువులనువరద ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించింది,ఎన్ని కంట్రీ బోట్లు ఏర్పాటు చేసింది, ఎన్నిలాంచీలుఏర్పాటు చేసింది, ఒక్కొక్క మండలంలో ఎన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసింది, ఎన్ని కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది, ఎన్ని లైఫ్ జాకెట్లుఉపయోగించింది, ఒక్కొక్కమండలంలో ఎన్ని మెడికల్ క్యాంపులుఏర్పాటు చేసింది,ఎన్ని జనరేటర్లు ఏర్పాటు చేసింది,పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధముగా నిర్వహించింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చింతూరు చింతూరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ జిల్లా కలెక్టర్ వారికివివరించడం జరిగింది.ముంపునకు సంబంధించిన అన్ని గ్రామాలలో బోర్లు,వాటర్ ట్యాంకులు మరమ్మత్తులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలని ఆయనఅన్నారు.వరదల సహాయ కార్యక్రమాలలో ఎన్జీ.వో.లను, ఇన్వాల్వ్మెంట్ చేయాలని ఆయన సూచించారు.ముంపునకు సంబంధించిన గ్రామాల గ్రీవెన్స్ దరఖాస్తులను స్వీకరించి మండల అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించాలని, తెలిపారు.వరద బాధితులకు ప్రభుత్వంద్వారా వరద సహాయక కార్యక్రమాలపైఒక భరోసా ఇవ్వాలని ఆయన చెప్పారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కిందిస్థాయి వారికి తెలియజేసేవిధంగావరదలకు సంబం ధించిన వివరాలు తెలియ జేయడంజరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులో వివిధ రకాలైన మందుల అందుబాటులో పెట్టాలని అదేవిధంగా ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని ఆయన సూచించారు.ముంపు మండలాల పరిధిలో వైర్లెస్ సెట్లు ఉపయోగించడం జరుగుతుందని ఆయనఅన్నారు. ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు,మండల స్థాయి అధికారుల ప్రతిపాదనలు వరద బాధితుల సహాయ కార్యక్రమాలు ఏర్పాటుకు పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. వరదల సమయంలో కరెంటు లైన్మెన్లు,అందుబాటులో ఉండాలని అన్నారు.తాసిల్దార్లు, ఎం.పి.డి.వో, లుకోఆర్డినేషన్తో వరదల సమయం లో పనిచేయాలని ఆయన అన్నారు. 24×7 పనిచేయాలని అన్నారు. ప్రజలందరికీ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి అంబేద్కర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, జిల్లా ఉద్యానశాఖ అధికారిరమేష్, వెలుగు ఏ.పి.డి,దేగలయ్య,డి.ఎల్.పి.ఓ! నరసింగరావు, అడిషనల్ డి.ఎం. -హెచ్.వో,డాక్టర్పుల్లయ్య, ఏ.ఎం.ఓ, విజయభాస్కర్, తాసిల్దార్లు, ఎం.పి.డి.వో.లు, వివిధ శాఖలకు సంబంధించినఅధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ




మచిలీపట్నం జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా ముందస్తు సవరణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలసి ఓటర్ల జాబితా ముందస్తు సవరణ కార్యక్రమం పై ఓటర్ల నమోదు అధికారులు(ఈఆర్వోలు) సహాయ ఓటర్ల నమోదు అధికారులతో (ఏఈఆర్వోలు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ల జాబితా ముందస్తు సవరణ షెడ్యూలు, కార్యాచరణ ప్రణాళిక విధులు బాధ్యతలు, బూతు స్థాయి అధికారుల నియామకం, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై వివరించారు. రాజకీయ పార్టీల తరపున బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకునేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ఒక కార్యాచరణ ప్రణాళిక ద్వారా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల భౌతిక పరిశీలన కార్యక్రమాన్ని ఈనెల 30 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధుల నుండి గాని రాజకీయ పార్టీలు వ్యక్తుల నుండి గాని పోలింగ్ కేంద్రాల మార్పు లేదా కొత్త కేంద్రాల ఏర్పాటు పై ఇచ్చిన అభ్యర్థనలను ఈ నెల 30 వ తేదీలోగా పరిశీలన జరపాలన్నారు. పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ వచ్చే జులై నెల 7 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో విభాగాలు, భాగాలు వచ్చే జూలై నెల 12 వ తేదీలోగా సరి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల సరిహద్దులు, భాగాలు, విభాగాల పునర్నిర్మాణం వచ్చే జులై నెల 12 వ తేదీ నుండి 17 వ తేదీలోగా నిర్ధారించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితా తయారీని వచ్చే జూలై నెల 20 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఓటర్ల ముసాయిదా జాబితాను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు, గుర్తింపు లేని రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలకు సమాచారం వచ్చే జూలై నెల 21 వ తేదీలోగా అందజేయాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను వచ్చే జూలై 21 తేదీన ప్రచురించాలన్నారు ఆ జాబితా పై వచ్చే జూలై నెల 30 వ తేదీలోగా అభ్యంతరాలు గాని సలహాలు గాని స్వీకరించాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎమ్మెల్యే ఎంపీలతో సమావేశం వచ్చే ఆగస్టు నెల 2 తేదీ నాటికి నిర్వహించి ముసాయిదా జాబితా పై చర్చించాలన్నారు. ఆ ప్రకారం అందిన సలహాలను పొందుపరచి వచ్చే ఆగస్టు నెల 5 తేదీలోగా పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయాలన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాల పైన ఈఆర్వో లు, ఏ ఈ ఆర్ ఓ లు, బిఎల్ఓ లకు వచ్చే జూలై నెల 15 వ తేదీలోగా శిక్షణ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఖాళీగా ఉన్న ఏఈఆర్వోలు, బిఎల్వోలు, సూపర్వైజర్ల పదవులను వచ్చే జూలై నెల 15 వ తేదీలోగా భర్తీచేయాల్సి ఉందన్నారు. ఆ తదుపరి జూలై 20 వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి నివేదిక పంపాల్సి ఉంటుందన్నారు. మచిలీపట్నం నగరంలో గత ఎన్నికల సమయంలో చాలా ఓటర్ల జాబితా పై చాలా పెద్ద సమస్య ఏర్పడిందని ఒక ఇంటిలోని ఓటర్లు పేర్లు, ఒక కుటుంబానికి చెందిన ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉండడం, ఒక ప్రాంతానికి చెందిన ఓటర్లు మరో ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో పేర్లు ఉండటం గుర్తించడం జరిగిందన్నారు. ఆ సమస్యను ఒక పద్ధతి ననుసరించి మచిలీపట్నం ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది కలిసికట్టుగా పరిష్కరించారన్నారు. దీంతో రానున్న మునిసిపల్ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటర్ల జాబితా తయారయిందన్నారు. జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో గాని, గ్రామీణ ప్రాంతాల్లో గాని ఇటువంటి సమస్య ఉంటే వారందరూ మున్సిపల్ కార్యాలయంలోని ప్రణాళిక కార్యదర్శి కి ఆర్డిఓ కార్యాలయంలోని రెవెన్యూ సిబ్బందికి అనుసంధానం చేస్తామని, వారి నుండి అన్ని విషయాలు తెలుసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీలు గమనిస్తుంటాయని చాలా జాగ్రత్తగా ఆ జాబితాను తయారు చేయాలన్నారు.జిల్లాలో ఇంకా 18-19 సంవత్సరాల వయసులో ఉన్న యువత 20 వేలకు పైగా తక్కువగా నమోదయ్యారని వెంటనే కళాశాలల పై ప్రత్యేక దృష్టి సారించి అక్కడి విద్యార్థుల చేత ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. చనిపోయిన ఓటర్లు ఉంటే తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో 36 పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేసి ఓటరు నివసించే ప్రాంతానికి సమీపంలోనే పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉండే విధంగా ఏర్పాటు చేసినందుకు మచిలీపట్నం ఆర్డిఓ మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు.

పౌరసరఫరాలకు సంబంధించి ఈ కేవైసీ ఈనెల 30 వ తేదీతో పూర్తవుతోందని ఇప్పటివరకు 14 లక్షల లక్ష్యానికి గాను ఇంకా 56 వేల ఈ కేవైసీ ముఖ్యంగా బందరు గుడివాడ ఉయ్యూరులలో పెండింగ్లో ఉందన్నారు.ఈనెల 26 వ తేదీ నుండి వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికి వెళ్లి చౌక బియ్యం ఇతర నిత్యవసర సరుకులు ఇప్పటివరకు 37% అందజేశారని అవనిగడ్డ, మోపిదేవి, గుడివాడ, మచిలీపట్నం నగరంలో కొంత వెనుకబడి ఉన్నారని సంబంధిత తహసిల్దార్లు వేగవంతం చేయాలని సూచించారు. నీటి తీరువా పన్ను 26% వసూలు అయిందని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఓటర్ల నమోదు అధికారులు( ఈ ఆర్ ఓ లు) మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డివోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, హేలా షారోన్ ,డిఎస్ఓ పార్వతి, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఏ ఈ ఆర్ వో లైన మునిసిపల్ కమిషనర్లు తహసీల్దారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు ఘన సన్మానం అభినందనల వెల్లువ



మచిలీపట్నం జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలందుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాకే గర్వకారణమని యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామునే జిల్లా కలెక్టర్ గాంధీనగర్ ఉదయపు నడక మిత్రమండలి భవనంలో యోగా గురువులు గురునాథ బాబు, చింతయ్య నిర్వహించిన యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం యోగ గురువులు ఏపీ యోగాసభ సభ్యులు, అభ్యాసకులు, చిన్నారులు అందరూ కలిసి



జిల్లా కలెక్టర్ కు మొక్కలు, పుష్పగుచ్చాలు,పూలు, పండ్లు అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ గతంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు జిల్లాలో పెద్దగా జరిగేవి కావన్నారు. జిల్లా కలెక్టర్ గత సంవత్సరం నుండి యోగ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మానసిక, శారీరక దృఢత్వం కోసం యోగా శిక్షణ తరగతుల్లో స్వయంగా పాల్గొనడమే కాకుండా ఉద్యోగులను సైతం భాగస్వాములుగా చేశారన్నారు. నిత్యం యోగా సాధన చేస్తూ యోగాకు బహుళ ప్రాచుర్యం కల్పించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారన్నారు.జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరు చోట్ల మంగినపూడి బీచ్, గుడివాడ, కూచిపూడి, ఘంటసాల మోపిదేవి, నాగాయలంక లలో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ముఖ్యంగా ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడి లో కూచిపూడి నృత్య భంగిమలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి జిల్లా కలెక్టర్ ప్రశంసలందుకుని వారి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని ఇటీవల అందుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ చేసిన కృషికి మంచి గుర్తింపు లభించిందన్నారు. దేశంలో ఎక్కడా చేయనివిధంగా నాగాయలంకలో జలయోగ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించి జాతీయస్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేసిన యోగా కార్యక్రమాల జాబితాలో చోటు చేసుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సభ సభ్యులు వడ్డీ శ్రీనివాసు, ట్రస్టీ యారా జగన్మోహన్రావు, సమాచార శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ ఏవో మానేపల్లి శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ పి రాము, అశోక్ మాస్టారు, ఆర్ డి ప్రసాద్ జర్నలిస్ట్ మహేష్ కమ్మిలి లక్ష్మి సునంద రేఖ రంజిత రాజకుమారి పలువురు అభ్యాసకులు పాల్గొన్నారు.

## గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి!.ఘనంగా సన్మానం చేసిన...

తెలుగు దేశం పార్టీ నాయకులు..



వి.ఆర్.పురం,జూన్ 27(నేటి శుభోదయ ప్రతినిధి ): అల్లూరి సీతారామరాజు జిల్లా పేరును గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు ఎక్కించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సేవలు చిరస్మర ణీయమని, తెలుగుదేశం పార్టీనాయకులు, స్పష్టంచేశారు. శుక్రవారంజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను,చింతూరు ఐ.టి.డి.ఎ. కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగాతెలుగుదేశంపార్టీ మండల నాయకులు, మాట్లాడుతూ! నాలుగు మండలాల్లో 2024లో వచ్చిన వరదలకు ఇద్దరు ఐ.ఏ.ఎస్, ఆఫీసర్లను కూనవరం,వి.ఆర్.పురం మండలాలకు పంపించి అద్భుతమైన సేవలు అందించారని చెప్పారు.వరదలకు ప్రభుత్వం తరపున వచ్చినవరద నష్టపరిహారాన్ని ప్రతిఒక్కరికి అందించి,ఏజెన్సీ ప్రాంతంలో అందరినీ అద్దుకున్నారని వారన్నారు.నిత్యవసర వస్తువులను ప్రతీ ఒక్కరికీ అందించి అందరికీ న్యాయం చేశారని వారు చెప్పారు.మనంరాష్ట్రంలో మొన్నవిశాఖలోజరిగిన యోగా! కార్యక్రమంలో,మన జిల్లా గిరిజనబాలబాలికలతో యోగాలో పాల్పంచుకొని జిల్లాస్థాయిలో కాకుండా!రాష్ట్రస్థాయిలో కాకుండా! గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించిన మనజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,మనమండలాల తరపున తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుఅందరూ దృశ్యాలువాతోసన్మానించడం జరిగింధన్నారు.ఇలాంటి కలెక్టర్ మనకుదొరకటం అదృష్టంగా భావిస్తున్నామనితెలిపారు.ఈకార్యక్రమంలోతెలుగుదేశంపార్టీ అరకుపార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎం.పి.పి,పోడియం అప్పారావు అభిచర్ల సర్పంచి కారం రాణి, సీనియర్ నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సోడే మధుసూదన్ రావు వి.ఆర్.పురం జెడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి,పారి సోమయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆక్వా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి చర్యలు



### కృష్ణా జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ.

మచిలీపట్నం: జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): జిల్లాలోని ఆక్వా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో మత్స్య, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ మండలి, డ్రైనేజీ శాఖల అధికారులతో ఆక్వా పరిశ్రమల సమస్యలపై చర్చించారు.జిల్లా తీర ప్రాంతం పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా సాగవుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో రొయ్యలను ప్రాసెస్ చేసే యూనిట్లు దాదాపు 7 ఉన్నాయని, రొయ్యలను ప్రాసెస్ చేయడానికి వినియోగించిన నీటిని సాగునీటి కాలువలకు పంపించేందుకు అనుమతించాలని ఆక్వా పరిశ్రమ పారిశ్రామికవేత్తలు కలెక్టర్ ను కోరారు. శుద్ధి చేసిన నీటినే కాలువలకు వదిలేవారమని, కొంతమంది రైతులు నుంచి వ్యతిరేకత రావడంతో నీటిని బయటకు పంపేందుకు తాము అవస్థలు పడుతున్నామని తెలిపారు. వాస్తవానికి శుద్ధి చేసిన నీటినే బయటకు పంపుతామని, ఆ నీరు పొలాలకు సైతం వినియోగించుకోవచ్చని, ఆ విధంగా కొంతమంది రైతులు ఆ నీటిని వారి నారుమడులకు కూడా వాడుకునేవారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరలో సంబంధిత పరిశ్రమలను సందర్శించి నీటిని పరిశీలిస్తామన్నారు. మత్స్య, వ్యవసాయ శాఖ అధికారులు నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షించాలని సూచించారు. వచ్చిన ఫలితాలను బట్టి తగు నిర్ణయం తీసుకుంటామని పారిశ్రామికవేత్తలకు తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, మత్స్య శాఖ అధికారి నాగరాజు, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీనివాసరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మనోహర్ రావు, ఆక్వా పరిశ్రమల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పోలీసులకు , ప్రభుత్వానికి హైకోర్టులో షాక్ !

(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ/ ప్రకాశం):రెంటపాళ్ల పర్యటన కేసులో వైఎస్ జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు ! కారు ప్రమాదం జరిగితే.. కారులో ఉన్నవాళ్లపై కేసు ఎలా పెడతారు? అంటూ పోలీసులను నిలదీసిన హైకోర్టు కారు ప్రమాదం జరిగితే కారులో ఉన్నవాళ్లపై ఎలా కేసు పెడతారు?. ప్రమాదానికి ప్రయాణికులను ఎలా బాధ్యుల్ని చేస్తారు?. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ కుంభమేళాలో తొక్కిసలాట ఘటన జరిగింది కదా ? అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో వాదనలు వినిపించేందుకు ప్రభుత్వ లాయర్ మరింత గడువు కోరగా.. తదుపరి విచారణను మంగళవారానికి(జులై 1వ తేదీకి) వాయిదా వేసింది. అప్పటిదాకా నిందితులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

## ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలాల్లో మినీ పారిశ్రామిక వాడల యోచన

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

విజయవాడ, జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోనూ మినీ పారిశ్రామికవాడల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని గాంధీ, బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావుల కాంస్య విగ్రహాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణారావు, డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అయనతో చర్చించి ఈరెండు మండలాల్లోను మినీ పారిశ్రామికవాడలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు వస్తున్న డిమాండ్ కు అనుగుణంగా మల్లవల్లి పారిశ్రామికవాడ విస్తరణ కోసం పక్కనే ఉన్న 470 ఎకరాల అసైండ్ భూములను సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వీరపనేనిగూడెంలో పరిశ్రమల ఏర్పాటుకు మరో 49 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో ప్రధాన కోడలిగా ఉన్న గాంధీ బొమ్మ సెంటర్ ను అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరించి డివైడర్ పై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, మూడు బొమ్మల సెంటర్లో రహదారికి అడ్డుగా ఉన్న మాజీ ప్రధాన మంత్రుల విగ్రహాలను పక్కకు జరిపి ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కనే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే చెప్పామని దీనిపై గ్రామపంచాయతీ తీర్మానం కూడా చేశామన్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహం ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరిందని దాన్ని మార్చి



సొంత నిధులతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు తాను సిద్ధపడగా ఆర్యవైశ్య సంఘం నాయకులు విగ్రహం ఏర్పాటులో తాము పాలు పంచుకుంటామని ముందుకు వచ్చి నాలుగు లక్షలు ఇచ్చారని యార్లగడ్డ వివరించారు. 2002లో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఇక్కడ ఎన్టి రామారావు విగ్రహం ఏర్పాటు చేశారని ఆ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు మళ్ళీ ఎన్టీఆర్ కళాపరిషత్ సభ్యులు నాదెండ్ల మురళి ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన గాంధీ మహాత్ముడు, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహానుభావుడు ఎన్టీ రామారావు విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసే అవకాశం తనకు లభించడం అదృష్టంగా యార్లగడ్డ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో 11 సంవత్సరాల తర్వాత వ్యవసాయ భూముల మెరక చేసుకునేందుకు, ఇళ్ళు నిర్మించుకునేందుకు స్థానికులకు చెరువుల్లో మట్టి ఉచితంగా ఇస్తున్నప్పటికీ కొంతమంది దాని రాజకీయం చేయటం దురదృష్టకరమన్నారు. ఎక్కడైనా మట్టి విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికి నాలుగు మండలాలు తాసిల్దార్లను ఆదేశించినట్లు యార్లగడ్డ గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు, దయాల రాజేశ్వరరావు,



ఆరుమళ్ళ సాంబిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జనసేన నాయకులు చిమటా రవి వర్మ, ఏఎంసి మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, కొల్లా ఆనంద్, గూడవల్లి నరసయ్య, తులిమిల్లి ఝాన్సీ, కొమ్మరాజు సుధీర్, రంగబాబు, మేడేపల్లి రమ, పలువురు అధికారులు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా పర్యాటకానిదే

**2047 నాటికి ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా ఏపీ**

**ఏపీలో ధైర్యంగా పెట్టుబడులు పెట్టండి..స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఇన్వెస్టర్లకు భరోసా**

**ఏపీ చారిత్రక వైభవం, వైవిధ్యమైన సహజసిద్ధ సౌందర్యాలను ప్రపంచానికి తెలపాలన్నదే తమ ఉద్దేశం**

**విజయవాడలో ఏపీ పర్యాటకాభివృద్ధి కోసం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం, ఏపీటీడీసీ సంయుక్తంగా నిర్వహించిన టూరిజం కాన్ క్లేవ్ టెక్ ఏఐ 2.0లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**




విజయవాడ, జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఏపీలో టూరిజం ప్రాజెక్టుల వేగవంతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటకులకు ప్రపంచస్థాయి అనుభవాల కల్పన, స్థానిక భాగస్వామ్యాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఇన్వెస్టర్ల సహకారం అవసరమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడ ఎంజీ రోడ్డులోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం, ఏపీటీడీసీ సంయుక్తంగా రెండోరోజు నిర్వహించిన టూరిజం కాన్ క్లేవ్ టెక్ ఏఐ 2.0 లో సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. తొలి రోజు పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడే అంశాలపై చర్చ జరగగా, రెండో రోజు రాష్ట్ర పర్యాటక విధానాలు, నిర్దేశిత లక్ష్యాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలమని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆలోచనలు పంచుకొని పెట్టుబడులతో వస్తే భరోసా కల్పించే బాధ్యత తమది అని ఇన్వెస్టర్లకు హామీ ఇచ్చారు. తొలిరోజు పర్యాటక



రంగ అభివృద్ధికి దోహదపడే అంశాలపై జరిగిన చర్చలో ఇన్వెస్టర్ల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఏపీలో పర్యాటకరంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హోదా కల్పించడంతో అభివృద్ధికి ఊతం వచ్చిందని, అనంతరం పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ఈ క్రమంలో పర్యాటకులకు మరింత చేరువయ్యేందుకు, ప్రాంతాల సందర్శన ద్వారా ప్రజలతో కనెక్ట్ అవ్వడం, అనుభూతి చెందడం, జీవితకాల జ్ఞాపకాలను కల్పించాలన్నది తమ ఉద్దేశమని చెప్పారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ఇది సరైన సమయమని సూచించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పర్యాటక రంగం ఏ విధమైన అభివృద్ధి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టూరిజం రంగం నిరాదరణకు గురైందన్నారు. టూరిజంలో ఆకాశమే హద్దు..అవకాశాలను వదలవద్దు అన్న సీఎం మాటలు ఇన్వెస్టర్లకు ఈ సందర్భంగా గుర్తుచేశారు. పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి దుర్గేష్ వివరించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు ఇప్పటికే 2024-29కి నూతన పర్యాటక పాలసీ ప్రకటించామని తెలిపారు. సుస్థిర, సమగ్ర పర్యటకాభివృద్ధికి బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఏపీలో ఆర్థిక అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. పర్యాటకాభివృద్ధిద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే కాలంలో ఏపీ పర్యాటకాభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఏపీని అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ స్కీమ్ ల ద్వారా వందలాది కోట్ల నిధులు కేంద్రం మంజూరు చేసిందని తద్వారా పర్యాటక అభివృద్ధి పట్టాలెక్కుతుందన్నారు. పీపీపీ విధానం ద్వారా పర్యటకాభివృద్ధి చేస్తున్నామన్నారు. జూన్ 26న రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. ఏపీలోని 974కి.మీల సుదీర్ఘ సముద్రతీరం, సహజ సౌందర్యాలను,చారిత్రాత్మక కట్టడాలను ప్రపంచానికి చూపించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఏపీలో వెల్ నెస్ సెంటర్లను వృద్ధి చేస్తే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తామని యూరోపియన్లు తన జర్మనీ పర్యటనలో వెల్లడించారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఏపీ నాయకత్వంపై కేంద్రానికి స్పష్టమైన నమ్మకం ఉందని, త్వరలో పర్యాటకం మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చొరవతో ఎకో టూరిజం పాలసీ తెస్తున్నామని తద్వారా జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ చేపడతామన్నారు. అడ్వెంచర్, ఎకో టూరిజంలో పెట్టుబడుల ఆకర్షణ, పర్యాటకులకు మెరుగైన అనుభవాల కల్పిస్తామన్నారు. బ్రాండింగ్, మార్కెటింగ్, ఉత్పత్తి, ప్రాజెక్టులు, పెట్టబడులు, భాగస్వామ్యం, టెక్ ఎనేబుల్ మెంట్, క్రియేటివ్ ఎకానమీ,కెపాసిటీ బిల్డింగ్ తదితర 6 అంశాలపై ఏపీ పర్యాటక రంగం ముందుకు తీసుకువెళ్తున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు సింగిల్ విండో ద్వారా




అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. దేశంలో టెక్నాలజీకి ఆద్యులు సీఎం చంద్రబాబు అని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీనే చెప్పారని గుర్తుచేశారు. డీప్ టెక్, క్వాంటం కంప్యూటింగ్, ఏఐ తదితర టెక్నాలజీలపై తొలిసారి మాట్లాడిన వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు అని మంత్రి అన్నారు. ఏపీలో సృజనాత్మకతకు పెద్ద పీట వేసి తద్వారా ఆదాయాభివృద్ధి, అవకాశాలు కల్పిస్తామన్నారు. ఏపీని స్వర్ణాంధ్ర- 2047 దిశగా తీసుకెళ్తామన్నారు. దీర్ఘకాలిక పర్యాటకానికి రాచబటలు వేస్తున్నామని, పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తామని చెబుతూ గత ప్రభుత్వ విషాదఛాయలు మర్చిపోవాలని ఇన్వెస్టర్లకు సూచించారు. ఏపీలో ధైర్యంగా పెట్టుబడులు పెట్టండి..స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఇన్వెస్టర్లకు భరోసానిచ్చారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధితో పాటు ప్రపంచస్థాయి ఆకర్షణగా రాష్ట్ర పర్యాటకాన్ని శక్తివంతమైన సాధనంగా చేయాలన్నదే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం, చారిత్రక వైభవం, వైవిధ్యమైన సహజసిద్ధ సౌందర్యాలను ప్రపంచానికి తెలపాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఈ క్రమంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

## రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ యార్డులు పని చేయాలి

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించిన ఎమ్మెల్యే**

**యార్డు ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు... వినియోగంలో లేని గోడౌన్లు గుర్తింపు**

గుడివాడ జూన్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ యార్డులు పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అదేవిధంగా ఆదాయం సమకూరే మార్గాలపై కూడా దృష్టిపెట్టాలని అధికారులకు ఆయన సూచించారు. గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మరియు మార్కెట్ యార్డ్ అధికారులతో కలిసి యార్డు ప్రాంగణ మంతా కలియ తిరుగుతూ పరిశీలించారు. యార్డు ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు, నిరుపయోగంగా గోడౌన్లు, షెడ్లు ఉండడాన్ని గుర్తించారు. అనంతరం భూసార పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న ఆధునిక యంత్ర సామాగ్రి పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ



అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలు, వారి అభ్యున్నతి లక్ష్యంగా నియోజకవర్గంలో ఉన్న రెండు మార్కెట్ యార్డులు పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. యార్డు ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. సమీపంలోనీ టిడ్కో మరియు ఎన్టీఆర్ కాలనీలో వేలాదిమంది ప్రజలు నివసిస్తున్న దృష్ట్యా రైతు బజార్ ఏర్పాటు చేస్తే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న గోడౌన్లు, మరియు షెడ్లు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు అందించే అవకాశాలపై దృష్టి పెడతామన్నారు. ఈ విధానాల ద్వారా ప్రజలకు మేలు జరగడంతో పాటుగా, యార్డ్ కు ఆదాయం చేకూరి రైతులకు మరింత ప్రోత్సాహకాలు అందించే వేసులుబాటు కలుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవి, డైరెక్టర్ ఎండి రషీద్ బేగ్, కార్యదర్శి సౌజన్య, ఎ. డి. ఎం. నిత్యానందం, వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కడియాల గణేష్, మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

